

విశ్వకర్మ జయంతికి హృదయపూర్వక శుభాకాంక్షలు

## నూతన భారతదేశంలోని విశ్వకర్మల నైపుణ్యాలను గౌరవిస్తూ

# ప్రధానమంత్రి విశ్వకర్మ

ప్రారంభకులు

## నరేంద్రమోది, ప్రధానమంత్రి

**17 సెప్టెంబరు, 2023 ఉదయం 11:30లకు, యశోభూమి, ద్వారక, న్యూఢిల్లీ**

### పథకం ప్రయోజనములు

- విశ్వకర్మ సోదరులు మరియు సోదరీమణులకు తనఖా లేకుండా రూ. 3 లక్షల వరకు రుణం
- రూ. 15వేలు వరకు విలువైన పనిముట్లు
- నైపుణ్యాభివృద్ధి కొరకు శిక్షణ మరియు రోజుకు రూ. 500/- ప్రోత్సాహం
- నాణత్యా ధృవీకరణ, బ్రాండింగ్ మరియు తయారైన వస్తువులకు ప్రచారం మరియు మార్కెటింగ్ సహాయం

### 18 రకముల చేతివృత్తులు మరియు హస్తకళల వారికి ప్రయోజనం



వడ్రంగి। పడవ తయారీదారు। ఆయుధాల తయారీదారులు। కమ్మరి। బుట్టలు। చాపలు। చీపుర్లు। పీచు నేతవారు।
బొమ్మలు & ఆటవస్తువులు తయారీదారు (సాంప్రదాయ)। బంగారుపనివారు। కుమ్మరి। చెప్పులు కుట్టువారు/ బూట్ల తయారీ/చెప్పుల తయారీకళ।
సుత్తి మరియు పనిముట్ల తయారీదారులు। శిల్పి (రాయి చెక్కుట), రాయి కొట్టుట। తాపీ పనివారు। క్షురకుడు। దండలు తయారీదారు।
బట్టలు ఉతికేవారు। టైలర్। చేపల వలలు చేసేవారు।

CBC 25101/13/0002/2324

**ఈ కార్యక్రమాన్ని దూరదర్శన్ న్యూస్ ఛానల్ ద్వారా ప్రత్యక్షంగా వీక్షించండి**

## గడప గడపలో సంక్షేమం - సంతోషం : కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వార్డు సీతమ్మధార సచివాలయం ఎఎస్ఆర్ నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 14వార్డు కార్పొరేటర్ కె. అనిల్ కుమార్ రాజుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని, ప్రజలే ప్రజా ప్రతినిధులు దగ్గరకు వెళ్లి సమస్యలు చెప్పుకునే వారని కానీ ఇప్పుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడప గడపకి వెళ్లి ప్రజలును కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, జెసిఎస్ మండల ఇంచార్జ్ అమర్ రెడ్డి, డైరెక్టర్ నూకరాజు 14 వార్డు నాయకులు సెక్రూటీ శ్రీనివాస్ రాజు, బల్లశ్రీను, కె.సత్యనారాయణ, పి.ప్రవీణ్ వర్మ, కె సుశీల, ఆదిరెడ్డి అప్పారావు, లింగేశ్వరరావు, సీనియర్ నాయకులు షేక్ బాజ్జి, యం.సునీల్, గాలిప్రసాద్, సీపాన రాము, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18 నుండి విజయ గణపతి నవరాత్రి ఉత్సవాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈ నెల 18వతేదీ నుండి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. 18వ తేదీ ఉదయం కలశ స్థాపనతో ఉత్సవం ప్రారంభమై 26వ తేదీ వరకు ప్రతీ రోజూ రెండు పూటలా విశేష అర్చనలు జరుగుతాయని అన్నారు. 25వ తేదీ ఉదయం లక్ష్మీ గణపతి హెూమం నిర్వహిస్తామని అన్నారు. 27వ తేదీ సాయంత్రం స్వామివారి నిమజ్జన జరుగుతుందని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతీ రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసామని తెలిపారు.

## 18 వ తేదీ సోమవారం స్పందన ఉండదు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమం 18వ తేదీ వినాయక చవితి సెలవు దినం కావున ఆరోజు స్పందన కార్యక్రమం ఉండదని జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు సోమవారం కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం మున్సిపాలిటీ 27వ వార్డుకు చెందిన కర్రి మోహిత్ అనే బాలుడు గొంతుకు సంబందించిన వ్యాధితో బాధపడుతున్నాడు. ఆపరేషన్‌కి అయిన ఖర్చులను ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి సహాయ నిధి నుంచి 5లక్షల 30వేల రూపాయిల మంజూరు కావడంతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెలిమితోడ

డా. కొచ్చర్లకోట వెంకట సత్యనారాయణ మూర్తి (Dr.kvs), 9538742224

### మాటా, మౌనం

అ.వె. అల్పుమాటలనెపుడాలకించ వలదు
ఆచితూచి పలుకు మసలు మాట
అనువుకాని చోట మౌనమే మేలని
చెప్పుచుంటి నేను చెలిమితోడ

### బలము, బలిమి

అ.వె. చేతకాని వాని చెలిమి కన్నను కూడ
బతుకునిచ్చు వాని బలము మిన్న
బలము చెలిమి రెండు ఫల ములిచ్చును గాని
బలిమి నెపుడు కోరు చెలిమితోడ

# జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్యానికి భరోసా



**విజయనగరం:** ప్రతీ ఒక్కరి ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దీనిని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాల నాయుడు కోరారు. ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి వెంటనే ఉచితంగా మందులు అందజేయాలని ఆదేశించారు. శృంగవరపుకోట అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై, శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయం, నీటిపారుదల, వైద్యారోగ్యం, గృహనిర్మాణం, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, డ్వామా, ఆర్ అండ్ బి తదితర శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఎస్.కోట నియోజకవర్గ అభివృద్దికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి ముత్యాలనాయుడు మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టాలన్నారు. వైద్యారోగ్యశాఖ, పంచాయితీ శాఖలు సమన్వయంతో తక్షణమే స్ప్రేయింగ్, బ్లీచింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రజలను జల్లెడపట్టి, వ్యాధులను గుర్తించి, వాటికి సమర్థవంతమైన చికిత్సనందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఇంటింటికీ సర్వే చేసి, ఏడు రకాల పరీక్షలను నిర్వహించి వ్యాధులను నిర్ధారించిన తరువాత, ఈ నెల 30 నుంచి ఆరోగ్య శిబిరాలలో స్పెషలిస్టు డాక్టర్ల ద్వారా వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని సుమారు 17 లక్షలమంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అత్యవసర వైద్యాన్ని ఏ పిహెచ్‌సి లేదా సిహెచ్‌సిలో నుంచైనా పొందవచ్చునని, సర్టిఫికేట్లను జారీ చేయడానికి మాత్రమే మ్యాపింగ్ నిబంధన వర్తిస్తుందని వివరించారు.

వ్యవసాయశాఖపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా, జిల్లాలో శతశాతం ఈ-క్రాప్ చేయాలని మంత్రి ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. ఈ పథకం క్రింద మంజూరైన విద్యుత్ పనులన్నిటినీ, వేరే పథకాల క్రింద నిర్వహించాలని సూచించారు. ప్రాధాన్యత, ప్రాధాన్యేతర పనులన్నిటినీ సత్వరమే పూర్తి చేయాలని, బిల్లులకు సమస్య లేదని స్పష్టం చేశారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లను అక్టోబరు నెలాఖరునాటికి పూర్తిచేసి, ప్రారంభించాలని ఆదేశించారు. వెల్‌నెస్ కేంద్రాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు.

జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, సొంత స్థలాలు ఉండి ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలో ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. దీనికోసం అర్హుల జాబితాలను సిద్ధం చేయాలన్నారు. వర్షపాతం కొరత కారణంగా పంటలు పూర్తిగా వేయలేనిచోట ప్రత్యామ్నాయ పంటలను వేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష మరో గొప్ప కార్యక్రమమని, దీనిని ప్రజలు చక్కగా వినియోగించుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి పడి, బిల్లులు రాకపోయిన ఇళ్ల లబ్దిదారులు, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకుంటే, బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎస్.కోట ఎంఎల్‌ఏ కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, సమస్యలను వివరించారు. జిజిఎంపి క్రింద ఆర్డబ్ల్యూఎస్ ద్వారా సుమారు కోటి, 70 లక్షల రూపాయలు విలువైన పనులు పూర్తి చేయగా, ఇప్పటివరకు కేవలం రూ.17 లక్షలు బిల్లులు మాత్రమే విడుదల కావడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొన్ని ప్రధాన జంక్షన్లలో రహదారులు గోతులు పడ్డాయని, వీటి మరమ్మతు పనులను వెంటనే నిర్వహించాలని కోరారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం క్రింద లేఅవుట్ల అభివృద్ధికి చేసిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు.

ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, సిపిఓ పి.బాలాజీ, నియోజకవర్గంలోని ఆయా మండలాల జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఇతర నాయకులు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వరినాట్లు వేశారని కానీ, వర్షాభావం వల్ల ఇతర నీటి వనరులు లేకపోవడం వల్ల పంటలు మొత్తంగా ఎండిపోయని దాన్ని దృష్టిలో ఉంచుకొని నక్కపల్లి మండలం వరి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అప్పలరాజు కోరారు. ఆయన వరి నాట్లను పరిశీలిస్తూ మండలంలోని ఉద్దండపురం తదితర గ్రామాల్లో పర్యటించారు. రైతులతో మాట్లాడుతూ వారి యొక్క బాధను విన్నారు. అప్పలరాజు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, నీటి వనర్లు ఉన్నవారికి కరెంటు ఉండటం లేదని రైతులకు తొమ్మిది గంటలు కరెంట్ ఇవ్వాలని రైతులకు పంట రుణాలను మాఫీ చేయాలని రైతులకు, కూలీలకు పనికి ఆహార పథకాన్ని కంటిన్యూ చేయాలని, నీటి వనరులకు చెక్ డ్యాములు చెరువులను కాలువలను మరమ్మతులు చేయాలని ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని కరువు అంచనా వేయాలని స్వల్ప కాలిక పంటలకు విత్తనాలు సరఫరా చేయాలని జలాశయాల్లో ఉన్న నీటిని రక్షించుకుని వాటిని పంటలకు సరఫరా చేయాలని జలాశయాల పై భాగంలో మట్టి తీతలు, గ్రావెల్ చొర బాటు దారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తుమ్మల లక్ష్మణరావు, అచ్చిబాబు, నానాజీ, జమీలు, సాయిబాబు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ




**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ సమతుల్యతను కాపాడాలని, జీవరాశులకు హాని కల్పించే రసాయనాలతో తయారు చేసే తయారు చేసే రంగురంగుల వినాయక ప్రతిమలను వినియోగించవద్దని కోరుతూ మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను లయన్స్ క్లబ్ నవ్య నర్సీపట్నం ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. స్థానిక మహారాజ్ హోటల్ సమీపంలో లయన్స్ క్లబ్ నవ్య నర్సీపట్నం చైర్మన్ జి.చంద్రరాజు (చందు), వైస్ చైర్మన్ కుప్పిలి శ్రీనివాసరావు(స్వామి), పెద్ద సంఖ్యలో మట్టి వినాయక ప్రతిమలను, ప్రజలకు ఉచితంగా అందజేశారు.

# శ్రీదుర్గాశాంతినికేతన్ కిడ్స్ క్యాంపస్‌లో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ




**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం శారదానగర్‌లోని శ్రీదుర్గా శాంతినికేతన్ కిడ్స్ క్యాంపస్‌లో వినాయక చవితిని పురస్కరించుకొని శనివారం మట్టి వినాయక ప్రతిమలను, పూజకు కావల్సిన 27 రకాల పత్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి హాజరై పిల్లలకు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జె.శిరీషా రాణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా విఘ్నాధిపతి అయిన వినాయకునికి పిల్లలంటే చాలా ఇష్టమని, పిల్లల చేత వినాయక విగ్రహాలకు పూజలు చేయిస్తే వారు చదువులో బాగా రాణిస్తారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడటం వల్ల వాతావరణం కలుషితమౌతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వుడా సూర్యారావు, ఉపాధ్యాయులు ఎల్.మహాలక్ష్మి, ఆర్. జానకి, ధారలక్ష్మి, ఎ.మంజుల, ఎస్. వనజాక్షి, టి.తులసి, ఆర్.అనంతలక్ష్మి, వి.హిమబిందు సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం



**విజయనగరం:** కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఐదు చోట్ల ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు డి.ఆర్.ఓ అనిత తెలిపారు. శనివారం కలెక్టరేట్ వద్ద పీసీబీ ఈఈ సరితతో కలసి మట్టి వినాయక విగ్రహాలను డి.ఆర్.ఓ పంపిణీ చేశారు. నీటిలో సులభంగా మట్టి విగ్రహాలను మాత్రమే పూజకు వినియోగించడం ద్వారా పర్యావరణ హిత వినాయకచవితిని జరుపుకుందామని అన్నారు. గణేశ్ నవరాత్రి వేడుకల సందర్భంగా పర్యావరణానికి హాని కలుగనిరీతిలో వినాయక చవితి పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకొనేందుకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పలు సూచనలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వినాయక విగ్రహాల తయారీ, అలంకరణ, పూజలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించవద్దని సూచించారు. గణేష్ నిమజ్జనానికి ముందుగా పత్రి, పూలు, మొదలైనవి వేరుచేసి కంపోస్టు తయారీలో వినియోగించవచ్చన్నారు. గణేశ్ ప్రతిమల నిమజ్జనానికి ముందు ప్లాస్టిక్, కరగని ఆభరణాలను తొలగించడం మరవొద్దని కోరారు. విగ్రహాలను ఎవరి ఇళ్లలో వారు ఒక బకెట్ నీళ్లలో కరిగిపోయేలా చూడాలని కోరారు. వినాయకచవితి సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నగరంలో ఐదువేల మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు డి.ఆర్.ఓ తెలిపారు.

# నిరవధిక సమ్మె చేసిన జివిఎంసి కార్మికులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మినిట్స్‌లో ఒప్పుకున్న ఒప్పందాలని, 38 అంశాలు అమలు చేయాలని, ఈరోజు జీవీఎంసీలో మున్సిపల్ కార్మికులు పబ్లిక్ హెల్త్, వాటర్ సప్లై, యుజిడి, వెటర్నరీ, పార్కులు, క్లాప్ మొదలగు కార్మికులు సుమారు 7000 మంది నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. జీవీఎంసీలో ఉన్న అన్ని సెక్షన్స్‌లో ఉన్న కార్మికులందరికీ కూడా వారసులకి ఉపాధి కల్పించాలని అలాగే వాటర్ సప్లై కార్మికులకు స్కిల్, సెమిస్కిల్డ్ ఇవ్వాలని, ప్లాట్ డ్రైవర్లకు జీవో నెంబర్ ఏడు ప్రకారంగా 18,500/- ఇవ్వాలని అలాగే యూత్ వెటర్నరీ పార్కులు మలేరియా సెక్షన్స్ కార్మికులకు చెల్లించాలని సుమారుగా 7000 మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు, ఈ సమ్మె సందర్భంగా జీవీఎంసీ అధికారులైన ఎడిసి సన్యాసిరావు గారు, అలాగే సిఎంఓహెచ్ నరేష్ గారు, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్.ఇ. రవి గారు, వచ్చి మున్సిపల్ కార్మికులందరికీ కూడా వీల్కైనంత తొందరలో 15 రోజుల్లో సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు, అలాగే మున్సిపల్ కార్మికులందరినీ కూడా పర్మినెంటు, ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిఐటియు నాయకులు గౌరవ అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి, అధ్యక్షులు టి నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకుటి రాజు, అలాగే జీవీఎంసీ సిఐటియు ఆఫీస్ బేరర్లు అలాగే గొలగన అప్పారావు, ఎంఎస్ ప్రసాద్ గారు, ఎస్ గణేష్, ఎస్ రమణ, జేఆర్ నాయుడు, ఈశ్వర క్లాప్ అనిల్, సురేష్ అలాగే వాటర్ సప్లై వెంకట్రావు, శంకర్ రెడ్డి, యు జి డి సెక్షన్ నుండి ఆదినారాయణ, సుమారు 7000 మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబికా హుండీ ఆదాయం 20,32,815ల రూపాయలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి అమ్మవారి ఆలయ హుండీ ద్వారా 34 రోజులకు 20 లక్షల 32వేల ఎనిమిది వందల 15 రూపాయలు లభించిందని ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈవో బండారు ప్రసాద్ తెలిపారు. ఆగస్టు 13వ తేదీ నుండి ఈనెల 16వ తేదీ వరకు ఈ మొత్తం హుండీ ద్వారా లభించిందన్నారు. 14 గ్రాముల 500 మిల్లీగ్రాములు బంగారం 800 గ్రాముల వెండి భక్తుల నుండి హుండీ ద్వారా లభించింది అన్నారు. ఆలయ పొంగల్ షెడ్‌లో జరిగిన ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, దేవదాయ శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 301 విశాఖపట్నం, 17 సెప్టెంబరు 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## "వై.యస్.ఆర్ కాపునేస్తం" విడుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వై.యస్.ఆర్ కాపు నేస్తం పథకం ద్వారా 2023 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వరుసగా నాలుగో ఏడాది నగదు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నుండి ప్రారంభించారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,57,844 మందికి గాను రూ.536.77 కోట్లు నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి 7648 మంది కాపు మహిళలకు వైఎస్ఆర్ కాపు నేస్తం పథకంకింద రూ. 11.47 కోట్లు లబ్ధి చేకూరింది. కాగా వై.యస్.ఆర్ కాపు నేస్తం లబ్ధి విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వి.సి హాలులో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన రూ. 11,47,20,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందజేసారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ మాట్లాడుతూ కాపు నేస్తం ద్వారా విశాఖ జిల్లాలో 7648 మంది లబ్ధిదారులకు

(మిగతా 7లో)

## జియో ఇంజనీరింగ్ నిపుణులకు విస్తృత అవకాశాలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం జియో ఇంజనీరింగ్ విభాగంలో విద్యాభ్యాసం పూర్తి చేసే ప్రతి విద్యార్థికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏయు ఉపకులపతి ఆచార్య పి. వి. జి. డి. ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం విభాగంలో నూతనంగా తీర్చిదిద్దిన సమావేశ మందిరం "తేజస్" ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకునే విద్యకు కొంత నైపుణ్యాలు జోడిస్తే దాని విలువ మరింత పెరుగుతుందన్నారు. దీనిలో భాగంగా వివిధ నైపుణ్య కార్యక్రమాలలో సర్టిఫికేషన్ కోర్సులను విద్యార్థులు చేయాలని సూచించారు. నేటి తరం విద్యార్థుల నవ్య ఆలోచనలు మెరుగైన అవకాశాలకు మార్గాన్ని చూపుతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన, మెరుగైన విద్యను అందించడానికి అధిక ప్రాధాన్యం ఇస్తారని చెప్పారు. బలమైన నిబద్ధత, స్పష్టమైన లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. గత నాలుగేళ్ల కాలంలో

(మిగతా 7లో)

## కేరళను వణికిస్తున్న నిఫా వైరస్






### శబరిమల యాత్రికులకు మార్గదర్శకాలు ఇవ్వాలన్న కోర్టు

తిరువనంతపురం: కేరళ రాష్ట్రంలో నిపా వైరస్ కలకలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. నిపా వైరస్ కారణంగా ఇప్పటికే ఇద్దరు మృతి చెందారు. మరో నలుగురు నిపా వైరస్ బారిన పడి ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు. నిపా వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తాజాగా, హైకోర్టు ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది.

నిపా వ్యాప్తి నేపథ్యంలో పవిత్ర పుణ్యక్షేత్రం శబరిమల యాత్రికులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వానికి కేరళ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శబరిమల యాత్ర కోసం వచ్చే భక్తులకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ విషయంపై ఆరోగ్యశాఖ కార్యదర్శితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ట్రావెన్ కోర్ దేవస్య బోర్డును కోర్టు కోరింది.

కాగా, ప్రతీ నెలలో పూజల కోసం పాతానంతిట్ట జిల్లాలోని శబరిమల ఆలయం ఐదు రోజులపాటు తెరుచుకుంటుంది. ఈ నెల ఆదివారం నుంచి యాత్రికుల కోసం దేవాలయం తెరిచి ఉంటుంది. మరోవైపు, నిపా వైరస్ కేసులతో కేరళ ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. నిపా వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న కోజికోడ్ జిల్లాలో ఇప్పటికే ఆంక్షలు విధించినట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది.

కోజికోట్ జిల్లాలో నిపా ప్రభావిత ప్రాంతాలు, పంచాయతీలను కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించారు. అంతేగాక, జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు వారంరోజులపాటు సెలవు ప్రకటించారు. కేరళలో బయటపడిన నిపా వైరస్.. బంగ్లాదేశ్ వేరియంట్ అని.. దీని వ్యాప్తి తక్కువే అయినప్పటికీ.. మరణాల రేటు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని కేరళ ఆరోగ్యమంత్రి వీణా జార్జ్ తెలిపారు. అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉండేవారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాగా, ఇప్పటి వరకు నమోదైన కేసులన్నీ అటవీ ప్రాంతానికి 5 కిలో మీటర్ల దూరంలోనే ఉన్నాయి.

కేరళ నిపా:

297 మంది హై-రిస్క్ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్నారు. కేరళలో శుక్రవారం మరో

(మిగతా 7లో)

## ఒంటరి తనమే ఆమె పాలిట శాపమా..?

### ఇద్దరు పిల్లలతో సహా ఆత్మహత్య






విజయనగరం జిల్లా, సెప్టెంబర్ 16: విజయనగరం జిల్లాలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. కలెక్టరేట్ రెవిన్యూ డిపార్ట్మెంట్‌లో సబార్డినేటర్‌గా పనిచేస్తున్న బి హైమవతి అనే ఉద్యోగి దారుణానికి పాల్పడింది. భర్త దూరంగా ఉండటంతో ఒంటరితనం భరించలేక తనతో పాటు తన ఇద్దరు చిన్నారులకు పురుగుల మందు ఇచ్చి ఆత్మహత్యకు పాల్పడింది.

(మిగతా 7లో)

## దేశంలో మరో కొత్త జ్వరం... ఒకరు మృతి

దేశంలో కొత్త జ్వరం ఎంట్రీ ఇచ్చింది. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లు వస్తూనే ఉంటాయి. అయితే ఇవి సరిపోవు అన్నట్లు స్క్రబ్ టైఫస్ అనే కొత్త రకం జ్వరం వచ్చింది. అనంతపురం జిల్లా ధర్మవరం మండలం పోతుకుంటకు చెందిన గవ్వల మధు అనే 20 ఏళ్ల యువకుడు సెప్టెంబర్ 14న ఈ వ్యాధితో మృతి చెందడం జిల్లాలో కలకలం రేపింది. ఇలాంటి వ్యాధితో ఒకరు మరణించడం జిల్లాలో ఇదే తొలిసారి.

## వాల్తేరు డివిజన్‌లో స్వచ్ఛత అభియాన్ ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రైల్వే మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్ రైల్వే ప్రాంగణాన్ని చెత్త మరియు మురికి లేకుండా ఉంచడానికి 15 రోజుల పాటు (పఖ్వాడా) స్వచ్ఛ్ భారత్ అభియాన్ ప్రచారాన్ని ప్రారంభించింది.

వాల్తేరు డివిజన్ తన మొత్తం శ్రామికశక్తిని ఈ గొప్ప మిషన్‌లో పాల్గొనేలా ప్రేరేపించడం ద్వారా 16 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ -2023 వరకు స్వచ్ఛ భారత్ పఖ్వాడాను పాటిస్తోంది.

పఖ్వాడా మొదటి రోజున, ప్రభాత్ ఫేరీకి డిఆర్ఎం శ్రీ సౌరభ్ ప్రసాద్ మరియు ప్రెసిడెంట్ ఈకో వాల్తేరు ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ మంజుశ్రీ ప్రసాద్ నాయకత్వంలో అధికారులు మరియు కుటుంబాల ఉత్సాహంతో ఈస్ట్ పాయింట్ రైల్వే కాలనీ మరియు బీచ్ రోడ్ విశాఖపట్నంలో నిర్వహించారు.

డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ఈ రోజు ఉదయం వాల్టెయిర్ డివిజన్‌లోని అధికారులు, సిబ్బంది మరియు కుటుంబాలకు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు, వారు స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా పరిశుభ్రత మరియు సంవత్సరం పాటు కార్యక్రమాలను చేపట్టారు. ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూటి ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) సుధీర్

(మిగతా 7లో)

## పరిటాల సునీతపై పోటీకి భానుమతి?

ఉమ్మడి అనంతపురం జిల్లాలో సమీకరణాలు మారుతున్నాయి. ప్రధానంగా రాప్తాడు నియోజకవర్గంలో రాజకీయ వ్యూహాలు ఊహకందడం లేదు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్థానంలో ఈసారి వైసీపీ నుంచి మహిళా అభ్యర్థి బరిలో ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఆ ప్రచారానికి బలం చేకూరేలా రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశంలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇన్ని రోజులు సైలెంట్‌గా ఉన్న మద్దెలచెరువు సూరి భార్య రాప్తాడు నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ప్రత్యక్షమవ్వటంతో మరోసారి గంగుల భానుమతి యాక్టివ్ అవుతున్నారా అన్న చర్చ మొదలైంది.



రాజకీయాలకు దాదాపుగా గుడ్ బై చెప్పిన గంగుల భానుమతి ఇంచార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతోనే మరోసారి యాక్టివ్ అవుతున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. గంగుల భానుమతి మరోసారి పోటీ చేస్తారన్న ఊహగానాలను కొట్టి పారేయలేమన్నట్లు తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2004 ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గం నుంచి పరిటాల రవీంద్ర పై పోటీచేసి ఓడిపోయారు గంగుల భానుమతి. ఆ తర్వాత భానుమతి రాజకీయాలకు దాదాపుగా దూరంగానే ఉన్నారు. ఉన్నట్టుండి రాప్తాడు నియోజకవర్గ సమీక్షా సమావేశంలో గంగుల భానుమతి ప్రత్యక్షమవ్వడంతో మరోసారి పరిటాల కుటుంబంపై గంగుల భానుమతి పోటీ చేస్తారా అన్న ఊహగానాలు జోరందుకున్నాయి. గంగుల భానుమతిని రాప్తాడునుంచి దించాలనుకుంటే ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎక్కడి నుంచి పోటీ

(మిగతా 7లో)



విశాఖ సమాచారమ్
ఆదివారం 17-09-2023

# పాముల నర్సయ్య

మంత్రాలకు చింతకాయలు రాలతాయా?అని ప్రశ్నించే వారికి సమాధానం పాముల నర్సయ్య గారి జీవితం. ఎందుకంటే దైవత్వం మూర్తీభవించిన పాముల నర్సయ్య గారి నోటి నుంచి వచ్చే మంత్రం విషానికి విరుగుడుగా మారింది అంటే అతిశయోక్తి కాదు. కేవలం దైవానుగ్రహం తో ప్రసాదించబడిన ఆ మంత్రం ఆనాటి కాలంలో పాము కాటుకు గురైన ఎంతో మందికి పునర్జన్మను ప్రసాదించింది. దైవశక్తి గల ఆ మంత్రం ఒక్కసారి ఉచ్చరిస్తే చాలు ఎలాంటి కాలకూట విషానికైనా విరుగుడు లభించినట్లే. దైవానుగ్రహంతో తన మాటనే మంత్రం గా మలచుకున్న కారణజన్ముడు పాముల నర్సయ్య .

**నరసయ్య మంత్ర మహిమ...**

పాముల నర్సయ్య గారు విశాఖపట్టణం ప్రాంతానికి చెందిన వారు. చెరుకుమిల్లి వెంకట నరసింహారావు అనేది తల్లిదండ్రులు పెట్టిన పేరు. కానీ మంత్రశక్తి ఆయనను పాముల నర్సయ్యగా మార్చేసింది. చిన్న వయసులో ఒకసారి కాశీ వెళ్లారు.అక్కడ గంగానదిలో స్నానం చేస్తుండగా అదే సమయంలో ఆనాటి శృంగేరి పీఠాధిపతి కూడా అక్కడికి రావడం జరిగింది.ఆ శృంగేరీ పీఠాధిపతి నర్సయ్యను చూసి, ఇతనిలో ఏదో దివ్యత్వం దాగి ఉంది, ఇతని వల్ల ఒక మహత్కార్యం జరగాల్సి ఉందని గ్రహించి ఆయనకు గారుడీ మంత్రాన్ని ఉపదేశించారు. విషాన్ని హరించే మంత్రం అది. నర్సయ్య ఆ మంత్రాన్ని ఎన్నో ఏళ్ల పాటు భక్తిశ్రద్ధలతో జపించి శక్తిని సాధించారు. ఆ మంత్రశక్తితో ఆయన పాముకాటుకు గురైన ఎంతోమందిని కాపాడారు.

**నరసయ్య గారి జీవితానికి ఓ మలుపు...**

ఓ బ్రిటిష్ అధికారిని కాపాడటం పాముల నర్సయ్య గారి జీవితానికి ఓ మలుపు గా మారిందని చెప్పవచ్చు. ఆ మలుపే ఎంతో మందికి ప్రాణదానం జరిగేటట్లు చేసింది. ఒక్కసారి ఓ బ్రిటిష్ అధికారి పాముకాటుకు గురి అయ్యాడు.కొంతమంది చెంచులు పసరు మందు వేసినా ఫలితం కనపడలేదు.శరీరమంతటికీ విషం పాకిపోయింది. ఇక కొద్ది క్షణాల్లో చనిపోతాడు అనగా అటుగా వెళ్తున్న నరసయ్యకు ఈ విషయం తెలిసి ఆ బ్రిటిష్ అధికారి చెవిలో మంత్రాన్ని చెప్పాడు. కాసేపటికి ఆయన ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. రైల్వేలో ఉద్యోగం ఇవ్వడమే కాదు, ఆయన కూర్చున్న చోట ఫోన్ కూడా ఏర్పాటు చేశారు.

ఆ ఫోన్ నెంబరు ఆంధ్రా లోని అన్ని రైల్వే స్టేషన్లో వ్రాయించారు .ఇప్పుడు 108 అంబులెన్స్ నెంబర్ ఎలా ఉందో అలా నర్సయ్య గారి ఫోన్ నెంబరు నాటి జనం నోళ్ళలో నానింది. ఆ నెంబర్కు ఎవరైనా ఫోన్ చేసి పాము కాటుకు గురయ్యారు అని చెబితే చాలు ,నరసయ్యగారు ఆ పాము మంత్రాన్ని పాముకాటుకు గురైన వ్యక్తి చెవిలో చెప్పి విషాన్ని దించేసేవారు. ఇలా కేవలం ఫోన్ ద్వారానే మంత్రం చెప్పి కొన్ని వేలమందిని బతికించారు .కానీ ఏనాడు ఎవరి వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. మద్రాసు రైల్వే సూపరింటెండెంట్ గా బదిలీ చేసినా,అక్కడ కూడా ఇదే విధంగా ఫోను ఏర్పాటు చేయడం జరిగింది.

**వైద్యం ఎలా చేసేవారంటే...**

మంత్రం పనిచేయాలంటే కొంతమంది స్పర్శ ద్వారా చేస్తారు. మరి కొంతమంది తీర్థం ఇచ్చి మంత్రం పని చేసేలా చేస్తారు. కానీ నర్సయ్య గారు ఫోన్ రిసీవర్ తో నయం చేసేవారు. ఇది అందరికీ ఆశ్చర్యం కలిగించవచ్చు. కానీ ఇది వాస్తవం వైద్యం ఎలా చేసేవారంటే విజయవాడలోని ఓ వ్యక్తికి పాము కరిచినట్లు ఫోన్ వస్తే ఆ ఫోన్ రిసీవర్ ను పాము కరిచిన వ్యక్తి చెవి దగ్గర పెట్టు అనేవారు. నరసయ్య భుజం మీద ఎప్పుడూ గుడ్డ పీలికలు ఉండేవి .దాంట్లోని ఓ పీలికనకు ముడి వేసి ఆ తర్వాత పాము కాటు వేసిన వ్యక్తికి చెవిలో గారుడీ మంత్రాన్ని చెప్పేవారు. కాసేపు ఆయన కళ్ళు మూసుకొని ఉపాసన చేసేవారు .దిగిపోతుందని చెప్పే వరకు ఆయన పాముకాటుకు గురైన వ్యక్తి చెవిలో ఏదో చెబుతుండే వారు . విషం దిగిపోయింది అని చెప్పిన తర్వాత ఆ గుడ్డ పీలికలలో కొంచెం ఇసుక వేసి దానిని చెట్టుకు కట్టివేసేవారు. దాంతో ఆ ప్రక్రియ పూర్తయినట్లు. ఇలా కొన్ని వేలమందిని ఆయన గారుడీ మంత్రంతో బతికించారు.

**చేతులెత్తేసిన పరిశోధకులు...**

నరసయ్య మంత్ర మహిమ ను గుర్తించి ఎన్నో దేశాల వారు ఆహ్వానాలు పంపారు .అదే సందర్భంలో ఈయన మంత్రం పై పరిశోధనలు సైతం జరిగాయి .నరసయ్య తన జీవిత కాలంలో 22 సార్లు జర్మనీ వెళ్లారు .అలాగే 12 సార్లు ప్రపంచ పర్యటన చేశారు ఈయన పర్యటించిన దేశాలలో వీరి మంత్రాన్ని ఎన్నో విధాలుగా పరీక్షించారు.

ఓసారి రష్యా వెళ్ళినప్పుడు అక్కడ కొంతమంది ఈయనకే పాము కాటు వేస్తే బ్రతుకుతాడో లేదో పరీక్షించబోయారు, ఇలాంటి పిచ్చి పనులు చేయ వద్దని చెప్పిన వినలేదు. ఈయన నోట్లో నాభి అనే వేరు ఉండేది. దాని రసాన్ని ఎప్పుడూ పీలుస్తూ ఉండేవారు. ఆ మూలిక విషానికి విరుగుడుగా పని చేసేది. నన్ను పాము కాటు వేస్తే ఆ పాము కే ప్రమాదం అని చెప్పారు. కానీ రష్యన్లు ఈయన మాట వినకుండా ,ఎవరితోనో మాట్లాడుతుంటే చాటుగా భయంకరమైన సర్పంతో వేయించారు. సరిగ్గా ఎనిమిది నిమిషాలు అయ్యే సరికి ఆ సర్పం చనిపోయింది . పాము చనిపోయిన విషయం తెలుసుకుని నరసయ్య గారు ఎంతో బాధ పడ్డారు. ఎందుకంటే వీరికి పాములంటే ఎంతో ఇష్టం .ఎవరైనా పాములను చంపితే ఊరుకునేవారు కాదు.

# స్వచ్ఛ సాగర్ -సురక్షిత సాగర్



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): ఇంకోయస్ మరియు మత్స్య కార సంక్షేమ సమితి అధ్వర్యంలో స్వచ్ఛా సాగర్ సురక్షిత సాగర్ కార్య క్రమంలో భాగంగా తీర ప్రాంత పరిశుభ్రత దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది రాజయ్య పేట తీర ప్రాంతము పరిశుభ్రం చేయుట ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఇంకోయిస్ ప్రతినిధి సైంటిస్ట్ శ్రీను , అనకాపల్లి జిల్లా సంఘ చాలక్ రాపాక సత్యనారాయణ సమక్షంలో కార్యక్రమాన్ని దిగ్విజయం గా జరిపించి నందుకు పాయక రావు పేట కార్య వాహక ప్రసాద గారికి ధన్య వాదాలు తెలిపారు సంఘ చాలక్ సత్య నారాయణ మాట్లాడుతూ ప్రతీ మనిషి కి పంచ భూతాలు చాలా అవసరం అని వాటిని కలుషితం చేయకుండా కాపాడుకోవాలని తెలియ చేసి వాటి విశిష్టతను తెలియ చేయడం జరిగింది. ఇంకొయిస్ ప్రతినిధి శ్రీను మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతంను కలుషితం చేయడం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలను చేపలు తిని అవి నశించి పోతాయని వాటిని మనం తినడం వల్ల ఆ రోగాలు మనకి కూడా సంక్రమిస్తాయని అందుకు సముద్ర తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలియ చేసారు రాజయ్య పేట పంచాయతీని ప్లాస్టిక్ రహితంగా మార్చగలిగితే దాని మీద అవగాహన ప్రజల్లో తీసుకొని రాగలిగితే ఈ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలియ చేసారు.అలాగే గ్రామ సర్పంచ్ పిక్కి అప్పలనర్శ,జడ్పీటీసీ గోసల కాసులమ్మా, పిక్కి కొండల రావు ఉప సర్పంచ్, మెరైన్ సి.ఐ. నారిమణి,మెరైన్ ఎస్.ఐ.లు రత్న శేఖర మరియు రమణ,పిక్కికామేశ్వర రావు, పిక్కి సత్తియ్య,పంచాయతి సెక్రటరీ రాజశేఖర్ మరియు సచివాలయం సిబ్బంది,పిక్కి కోదండరావు సొసైటీ ప్రెసిడెంట్, వాసిపిల్లి రాజు సొసైటీ ప్రెసిడెంట్,వాసిపిల్లి నూకరాజు,వాసిపిల్లి శివ, పిక్కి రాంబాబు, పిక్కి స్వామి,పిక్కి దేవుడు, సిరిపిల్లి అప్పలరాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా 56 వ ఇంజనీర్స్ డే వేడుకలు




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ కళాశాలలో 56 వ ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం డైట్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం, డైట్ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా దాడి విద్యాసంస్థల చైర్మన్ దాడి రత్నాకర్, విశిష్ట అతిథి గా ఇంజనీర్ పి. వి . శ్రీనివాస రావు పాల్గొన్నారు. డైట్ కళాశాలలో ప్రతిష్టించిన భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూల మాలతో నివాళులు అర్పించారు. తదనంతరం డైట్ కళాశాల ఏసీ సెమినార్ హాల్ నందు కార్యక్రమం ప్రారంభించారు . ఈ సందర్భంగా డైట్ స్టూడెంట్ చాప్టర్ చైర్ పర్సన్ ఆఖరి సంవత్సరం సివిల్ విద్యార్థిని సాయి వినీల మాట్లాడుతూ ఇంజనీర్స్ డే కేవలం సివిల్ ఇంజనీరింగ్ కి సంబందించినది కాదు అని, అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన అత్యున్నత రోజు అని వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక నైపుణ్యతను పెంపొందించుకోవాలని, ఇందుకు విశ్వేశ్వరయ్య గారిని ప్రేరణ తీసుకోవాలని సూచించారు. డైట్ విద్యా సంస్థల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ కళాశాల లో ఇంజనీర్ కేవలం ఒక డిగ్రీ ల కాకుండా సదరు విద్యార్థికి తద్వారా సమాజానికి క్రియాశీలక ఇంజనీర్లు గా తీర్చిదిద్దుతామన్నారు . ప్రతి విద్యార్థి స్వల్ప కాలిక మరియు దీర్ఘ కాలిక లక్ష్యాలను కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథి భీమునిపట్నం గవర్నమెంట్ పాలిటెక్నిక్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఇంజనీర్ పి. వి . శ్రీనివాస రావు ప్రసంగిస్తూ పట్టుదల తగిన కృషి ఉంటె ప్రతి విద్యార్థి మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి లాగా మహోన్నత ఇంజనీర్లు అవుతారని తెలియజేసారు. ఇంజనీర్ అనే పదం కేవలం ఒక విభాగానికి పరిమితం కాదు అని ప్రపంచం అంతా ఒకే భువనైక కుటుంబం గా ఉండటానికి అందరి పరస్పర సహకారం మరియు జ్ఞాన బదిలీ జరుగుతూ ఉండాలని పేర్కొన్నారు . మన సామజిక జీవన శైలి లో మనం వాడే ప్రతి వస్తువుకు ఒక ప్రమాణం ఉంటాది అని దానిని భవిష్యత్తు లో కాబోయే ప్రతి ఇంజనీర్ తెలుసుకోవాలని అభిలాషించారు.

ఈ సందర్భంగా ఏఐసిటిఈ మిషన్ అమృత్ సరోవర్ ఇంటర్న్షిప్ లో ఫొటోగ్రఫీ ఛాలెంజ్ లో జాతీయ స్థాయి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు సివిల్ విద్యార్థులకి చెరొక పది వేల రూపాయల నగదు రివార్డ్ అందించారు. తదనంతరం సెమిస్టర్ అకాడమిక్ టాపర్లకు 20 గ్రాముల వెండి మెడల్ బహూకరించారు. ఇంజనీర్స్ డే సందర్భం గా నిర్వహించిన వివిధ టెక్నికల్ పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలను బహుకరించారు. అకాడెమిక్స్ , రీసెర్చ్ వంటి వివిధ పరామితులను పరిగణలోకి తీసుకుని సివిల్ ఆఖరి సంవత్సరం సివిల్ విద్యార్థిని సాయి వినీల కు డైట్ బెస్ట్ స్టూడెంట్ ఇంజనీర్ అవార్డు బహూకరించారు

ఈ కార్యక్రమంలో డైట్ ఐ ఈ ఐ కన్వీనర్ వై హేమంత్ కుమార్, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ కే.పార్వతి, వివిధ ఇంజనీరింగ్ విభాగ అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సిరసపల్లిలో టీడీపి శ్రేణుల రిలే నిరాహారదీక్షలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చంద్రబాబు నాయుడి ధ్యేయం స్కిల్డ్ ఏపీ అయితే- జగన్ రెడ్డిది కిల్డ్ ఏపీ అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ విమర్శించారు. చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును రాష్ట్ర ప్రజలందరూ ఖండిస్తున్నారు అని అన్నారు. టీడీపీ, జనసేన పొత్తుతో వైకాపా చిత్తు చిత్తు అని అన్నారు.రిలే నిరాహారదీక్షలకు సంఘీభావం తెలిపిన జనసేన నాయకులు.ఈ రోజు నాలుగోవ రోజు జీవీఎంసీ విలీన గ్రామాలైన సిరసపల్లి లో జరిగిన టీడీపీ రిలే నిరాహారదీక్షలో ఆయన పాల్గొన్నారు.టీడీపీ, జనసేన పొత్తుతో వైకాపా నాయకుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయని అని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షలాది మహిళలు, యువకులు, విద్యావంతులు బాబుతో నేనూ సైతం అని సంతకాలు చేశి తమ మద్దతును తెలుపుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా నాగరాజు, మళ్ళ సురేంద్ర, పోలారపు త్రినాధ, బోధ్ధపు ప్రసాదు, బొడ్డేడ జోగీ నాయుడు, కోట్ని బాలాజి, సిరసపల్లి సన్యాసి రావు, కసిరెడ్డి సత్యనారాయణ, కనుమరెడ్డి గోవింద రాజు, కోటారి శ్రీను, గొల్లవిల్లి బుజ్జి, గొల్లవిల్లి రవి, నరసింగరావు, సిరసపల్లి సత్తిబాబు, సిరసపల్లి షణ్ముఖ రాజు, వానపల్లి బాబురావు, ఎర్ర సత్యనారాయణ, అప్పల రాజు, పోలారపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్, తలారి కాశీ నాయుడు, జనసేన నాయకులు దూలం గోపీ, తాడి రామకృష్ణ, గంగుపాం జగదీష్, మళ్ల శ్రీను, తదితరుల పాల్గొన్నారు.

# డైట్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ దత్తత గ్రామాలైన అక్కిరెడ్డి పాలెం మరియు మారేడుపూడి గ్రామాలలో కళాశాల సిబ్బంది మరియు స్థానిక ప్రతినిధులతో మట్టి వినాయకులను విద్యార్థులకు , ప్రజలకు పంపిణీ చేయడం జరిగినది .ఈ కార్యక్రమమును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు ప్రారంభించారు . అందరూ మట్టి వినాయకులకు పూజించి ,ప్లాస్టిక్ ను నిషేదించాలని .కళాశాల యెన్ ఎస్ ఎస్ విద్యార్థులు ప్రజలకు వివరించారు .ఈ కార్యక్రమములో కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ కె ఎస్ ఈశ్వర రావు గారు,యెన్ ఎస్ ఎస్ వాలెంటీర్స్ పాల్గొన్నారు .ఈ గ్రామాలలో సూమారు 800 విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని యెన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ సుధీర్ తెలిపారు.

# గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,పౌర గ్రంథాలయ విశాఖ జిల్లా శాఖ శనివారం ఉదయం రామటాకీస్, శ్రీనగర్ కాలనీలో ఉన్న కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం గ్రంథాలయ చైర్పర్సన్ కొండా రమాదేవి అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ, విశాఖపట్నం వారి ఆధ్వర్యం లో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం నకు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకుల వారు ఆమోదించి పంపించిన వివిధ పద్దుల క్రింద మొత్తములను ఖర్చు చేసుకొనుటకు గాను విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో వివిధ పద్దుల క్రింద ఖర్చు చేయవలసిన మొత్తములను చర్చించి ఆమోదించారు.

ఈ సమావేశములో జిల్లా విద్యాశాఖ అధికారిని చంద్రకళ, ఏ ఏ జ్యోతి ఎ.డి.(స్కీమ్స్) విద్యా శాఖ, డి.చిన్ని కృష్ణ ,అసిస్టెంట్ డైరెక్టర్, వయోజన విద్య, ఎం వి ఏ శ్రీనివాసరావు జిల్లా పంచాయితీ అధికారి, ఆర్.సి.హెచ్. వెంకట రావు, కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ, విశాఖపట్నం మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశం డిజిటల్ భవిష్యత్తు వేగవంతం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యుఎస్) ఆసియా పసిఫిక్ (హైదరాబాద్) ప్రాంతాన్ని ఉపయోగించి అందించిన క్లౌడ్ సేవల కోసం భారతదేశ ఎలక్ట్రానిక్ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్ (సిఎస్పి) ఎంప్యానెల్మెంట్ను పొందినట్లు ప్రకటించింది. 2030 నాటికి భారతదేశంలో క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్లో ఏడబల్యుఎస్ యొక్క మొత్తం INR 1,36,500 కోట్ల (US $16.4 బిలియన్ల) పెట్టుబడిలో భాగంగా, నవంబర్ 2022 నుండి కార్యకలాపాలు నిర్వహిస్తోంది, ఏడబల్యుఎస్ ఆసియా-పసిఫిక్ (హైదరాబాద్) ప్రాంతం భారతదేశంలో రెండవ ఏడబల్యుఎస్ రీజియన్గా పూర్తి చేయబడింది. Meit ద్వారా 2017లో, ఏడబల్యుఎస్ ఆసియా-పసిఫిక్ (ముంబై) ప్రాంతం Meit యొక్క STQC (స్టాండర్డైజేషన్ టెస్టింగ్ మరియు క్వాలిటీ సర్టిఫికేషన్) ఆడిట్ను పూర్తి చేసిన తర్వాత , ఏడబల్యుఎస్ ఇండియా తన క్లౌడ్ సర్వీస్ ఆఫర్ల కోసం పూర్తి ఎంప్యానెల్మెంట్ను పొందిన భారతదేశంలో మొట్టమొదటి గ్లోబల్ సిఎస్పిగా అవతరించింది.

ఏడబ్ల్యుఎస్ నాణ్యత, లభ్యత భద్రతకు సంబంధించిన ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ ద్వారా నిర్దేశించబడిన ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు పీఎస్యూ, చట్టబద్ధమైన సంస్థలు ఆర్థిక సంస్థలకు మరింత అవకాశం కల్పిస్తుందని ఎంప్యానెల్మెంట్ ధృవీకరిస్తుంది. ప్రపంచంలోని అత్యంత సమగ్రమైన విస్తృతంగా స్వీకరించబడిన క్లౌడ్తో.

ఏడబల్యుఎస్ ప్రాంతాలు ప్రత్యేక మరియు విభిన్న భౌగోళిక స్థానాల్లో మౌలిక సదుపాయాలను ఉంచే లభ్యత మండలాలను కలిగి ఉంటాయి. కస్టమర్ల వ్యాపార కొనసాగింపుకు మద్దతు ఇవ్వడానికి AZలు ఒకదానికొకటి సరిపోయేంత దూరంలో ఉన్నాయి మరియు బహుళ డేటా సెంటర్లను ఉపయోగించే అధిక లభ్యత అప్లికేషన్లకు తక్కువ జాప్యాన్ని అందించడానికి తగినంత సమీపంలో ఉన్నాయి.

# పర్యావరణానికి హానిచేయని మట్టి విగ్రహాలనే వినియోగించండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వినాయక చవితి పర్వదినం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే వినియోగించాలని అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రజలను కోరారు. శనివారం పట్టణంలోని కస్పా వీధి, నాల్గు రోడ్ల జంక్షన్, రింగురోడ్డులోని డి.వి.ఆర్. కార్యాలయం వద్ద శనివారం ఆయన మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. రత్నాకర్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే వినాయక చవితి పండగను ఈ ఏడాది ప్రజలంతా ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోటిపల్లి జేజి బాబు, బి భాగ్యలక్ష్మి, ప్రవీణ్ కుమార్, మొల్లి రమణబాబు, సిదరాల మనోజ్, శ్రీనివాసరెడ్డి, దొడ్డి రమణ, కటారి దేవుడు, పలక కాసులు, మల్ల రామచంద్రరావు, తణుకు రవి, రేబాక ఇంద్ర కుమార్, కోటిపల్లి శ్రీను,ఆడారి రవికుమార్, మద్దాల భీమేష్, కొత్త గోపికృష్ణ, పాలిమేర శివ అప్పారావు, సాన వెంకట్రావు, అమర్, దాడి శ్రీను, బండి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని పూజా విధానము

## దీపం ప్రజ్వాల్య (దీపారాధనము చేయవలెను)

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం, గమనార్థంతు రాక్షసాం
కుర్యాద్ఘంటారవం తత్ర, దేవతాహ్వాన లాంఛనం॥
(ఈ శ్లోకము చెప్పుచు గంట వాయించవలెను)

శ్లో॥ ఓం శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం, చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే॥

**అచమనం** : ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా అని(మూడుమార్లు పంచపాత్రలో నీళ్ళ ఉద్ధరిణ తో సేవించాలి)గోవింద, విష్ణు, మధుసూదన, త్రివిక్రమ,వామన శ్రీధర, హృషీకేశ,పద్మనాభ, దామోదర, సంకర్షణ,వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధ,పురుషోత్తమ, అధోక్షజ,నారసింహ, అచ్యుత, జనార్థన, ఉపేంద్ర, హరయే శ్రీకృష్ణాయనమః।

శ్లో ॥ ఆపదామప హర్తారం దాతారం సర్వసంపదాం లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం॥

శ్లో ॥ సర్వ మంగళమాంగళ్యే శివే సర్వార్థసాధికే శరణ్యే త్ర్యంబకేదేవి నారాయణి నమోస్తుతే॥

( ఈ క్రింది నామములతో పువ్వులు గాని, అక్షింతలు గాని విఘ్నేశ్వరుని పై వేయవలెను)

శ్రీ లక్ష్మీనారాయణాభ్యాం నమః శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః, శ్రీ వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః, శ్రీ శచీ పురందరాభ్యాం నమః, శ్రీ అరుంధతీ వశిష్టాభ్యాం
**నమః, శ్రీ సీతారామాభ్యాం నమః.**

( ఈ క్రింది వాక్యాన్ని అంటూ చుట్టుప్రక్కల నున్న వారిపై అక్షింతలు వేయవలెను.)

సర్వేభ్యో మహాజనే భ్యో నమః, అయం ముహూర్త: సుమహూర్తోస్తు.

(అక్షింతలు ఎడమవైపు వేసుకొని ప్రాణాయామము-ముక్కు మూసుకుని)

ఉత్తిష్ఠన్తు భూతపిశాచా: ఏతే భూమిభారకా:॥ యేతేషామ విరోధేన, బ్రహ్మకర్మ సమారభే॥(అక్షంతలు నాలుగువైపులా చల్లుకోవలెను)ఓం భూః, ఓం భువః,ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం, ఓం తత్సర్వితు ర్వరేణ్యం,భర్గోదేవస్య ధీమహి ధియోయోనః, ప్రచోదయాత్, ఓం మాపో జ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥(గాలిని పీల్చి విడువ వలెను.)

:: సంకల్పం::

మమ ఉపాత్తదురితక్షయ ద్వారా,శ్రీ పరమేశ్వర ముద్దిశ్య,శ్రీపరమేశ్వర, ప్రీత్యర్థం శుభే శోభనముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే ప్రథమ పాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరత ఖండే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చంద్రమానేన శ్రీ శోభకృత్ నామ సంవత్సరే దక్షిణాయనే, వర్షఋతౌ, భాద్రపదమాసే, శుక్ల పక్షే, చవితి తిథౌ సోమవాసరే చిత్త నక్షత్ర శుభయోగే, శుభకరణ, ఏవంగుణ విశిష్టాయాం, శుభతిథౌ (పురుషులైనచో) నామదేయస్య శ్రీమాన్.....గోత్రము ......... నామధేయః, అహం (వివాహం అయితే ) ధర్మపత్నీ సమేత శ్రీమతహ గోత్రస్య ..... నామధేయస్య(పేరు చెప్పాలి), ధర్మపత్నీ సమేతస్య(స్త్రీలైనచో) శ్రీమతి....గోత్రవతీ...... నామధేయవతీ యజమానస్య,శ్రీమత్యా: ......గోత్రవత్యా: ........ నామధేయ వత్యా: యజమానస్య, క్షేమ స్థైర్య,ధైర్య,విజయ, అభయ, ఆయురారోగ్య, ఐశ్వర్యాభివృద్ధ్యర్థం (ఏ దేవతని పూజంచదలచుకుంటే ఆ దేవత పేరు చెప్పవలెను)శ్రీవినాయక దేవతాముద్దిశ్య శ్రీవినాయకదేవతా ప్రీత్యర్థం యావక్ఛక్తి ధ్యాన వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే. అదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీ మహా గణాధిపతి పూజాం కరిష్యే తదంగ కలశారాధనం కరిష్యే. కలశం గంధ పుష్ప అక్షతై: అభ్యర్చ అంటూ ఉద్ధరిణీ/గ్లాసుచుట్టూ మూడు చోట్ల తొలుత గంధం తర్వాత కుంకుమలతో బొట్లు పెట్టాలి. కలశంలో పువ్వులు అక్షింతలు వేసి) హస్తేన అక్షాద్య(గ్లాసుపై కుడిచేయ్యిపెట్టి దిగువనున్న శ్లోకం చదువలెను)

శ్లో ॥ కలశస్య ముఖే విష్ణుః, కంఠే రుద్ర స్సమాశ్రిత: మూలే తత్రస్థితో బ్రహ్మా, మధ్యేమాతృగణా: స్మృతా: కుక్షౌతు సాగరాస్సర్వే సప్త ద్వీప వసుంధరా,ఋుగ్వేదోథ యజుర్వేద,స్సామవేదో హ్యథర్వణః, అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితా:॥

మం॥ ఓం ఆకలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే ఉక్థైర్యజ్ఞేషు వర్థతే, ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతా న్యాపః,ప్రాణావ ఆపః పశవ ఆపో అన్నమాపో,అమృతమాప, స్సమ్రాడాపో, విరాడాప, స్వరాడాప,శ్చందాగ్ం ష్యాపో జ్యోతీగ్ం ష్యాపో, యజూగ్ం ష్యాప, సత్యమాప,స్సర్వాదేవతా ఆపో భూర్భువస్సువరాప ఓమ్.

శ్లో ॥ గంగేచ యమునే,చైవ, గోదావరి,సరస్వతి, నర్మదే,సింధు కావేరి, జలేస్మిన్, సన్నిధం కురు॥ ఆయాంతు దేవ పూజార్థం మమ దురితక్షయ కారకా: కలశోదకేన దేవం ఆత్మానం సంప్రోక్ష్యం పూజా ద్రవ్యాణిచ సంప్రోక్ష, (అంటూ దేవుని పాదాలపై, తన శిరస్సుపై, పూజాద్రవ్యాలపై కలశలో నీరు జల్లు కోవలెను)

శ్లో ॥ ఓం గణానాం త్వాగణపతిగ్ం హవామహే। కవిం కవీనా ముపవశ్రవస్తమమ్।జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వన్నూతి భిస్సీద సాదనమ్॥ ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి, ఆవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి(పుష్పములు వేయాలి) ఓం మహాగణాధిపతయే నమః పాదయో పాద్యం సమర్పయామి (పువ్వులుతో నీరు చల్లాలి, హస్తయో: అర్ఘ్యం సమర్పయామి,ముఖే అచమనీయం సమర్పయామి(పువ్వుతో నీరు జల్లాలి) స్నపయామి (పువ్వుతో నీరు జల్లాలి)

శ్లో ॥ ఓమ్ ఆపోహిష్ఠామయో భువస్తాన ఉర్జేదథాతన। మహేరణాయచక్షసే। యోవశ్శివతమోరసస్తస్య భాజ యతేహనః। ఉశతీరివ మాతరః।తస్మా అరఙ్గమామవో యస్య క్షయాయ జిన్వథ ఆపోజన యథాచన: ఓం శ్రీ మహాగణాధిపతయే నమః స్నానం సమర్పయామి(పువ్వుతో నీరు జల్లాలి) స్నానానంతరం శుద్ధఆచమనీయం సమర్పయామి.(పళ్ళెంలో నీరు విడువవలెను)

**వస్త్రం:** ఓమ్॥ అభివస్త్రాసువసనా న్యర్షాభిధేనూ సుదుఘా: పూయమానా:। అభిచన్ద్రా భర్తవేనో హిరణ్యా భ్య శ్వానో రథినో దేవసోమ॥ ఓం శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి, వస్త్రార్థం అక్షతాన్ సమర్పయామి. వస్త్రానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి।.

**యజ్ఞోపవీతం:** ఓమ్॥యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురుస్తాత్। ఆయుష్యమగ్ర్యం ప్రతిముఞ్చశు భ్రంయజ్ఞోపవీతంబలమస్తుతేజ:। ఓం శ్రీ మహాగణాధిపతయే నమః,యజ్ఞోప వీతం సమర్పయామి. యజ్ఞోపవీతార్థం పుష్పం సమర్పయామి (వస్త్ర, యజ్ఞోపవీతాలు దూదితొ చేసివేయాలి. యజ్ఞోపవీతానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

**గంధం:** ఓమ్॥ ఓం గన్ధ ద్వారాం దురా దర్షాం నిత్య పుష్టాం కరీషిణీమ్। ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామి హెూపహ్వయే శ్రియామ్। ఓం శ్రీం మహాగణాధిపతయే నమః గంధం సమర్పయామి।

**అభరణమ్:** ఓమ్ ఆయనేతే పరాయణే దూర్వారోహన్తు పుష్పిణీ:। హ్రదాశ్చ పుణ్డరీకాణి సముద్రస్య గృహా ఇమే॥ ఓం శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పై: పూజయామి ఓం సుముఖాయనమః, ఓం ఏకదన్తాయ నమః, ఓం కపిలాయనమః,ఓం గజకర్ణకాయనమః,ఓం లంబో దరాయ నమః, ఓం వికటాయ నమః, ఓంవిఘ్నరాజాయనమః, ఓం గణాధిపాయనమః, ఓం ధూమకేతవే నమః, ఓం గణాధ్యక్షాయ నమః ఓం ఫాలచన్ద్రాయ నమః, ఓం గజాననాయ నమః, ఓం వక్రతుండాయ నమః, ఓం శూర్పకర్ణాయ నమః, ఓంహేరంబాయనమః, ఓంస్కంద పూర్వజాయ నమః॥

**ఏకవింశతి పత్ర పూజ: (పత్రిపూజ చేయాలి)**

సుముఖాయనమః మాజీపత్రం పూజయామి, వటవేనమః దాడిమీ పత్రం సమర్పయామి, గణాధిపాయ నమః బృహతీపత్రం పూజయామి, సర్వేశ్వరాయ నమః దేవదారుపత్రం సమర్పయామి, ఉమాపుత్రాయ నమః బిల్వపత్రం పూజయామి, ఫాలచంద్రాయనమః మరువకపత్రం సమర్పయామి, గజాననాయ నమః దూర్వాయుగ్మం పూజయామి, హేరంబాయ నమః సింధువారపత్రం సమర్పయామి, హరసూనవే నమః దత్తూర పత్రం సమర్పయామి, శూర్పకర్ణాయ నమః జాజీపత్రం సమర్పయామి, లంబోదరాయ నమః బదరీపత్రం సమర్పయామి, సురాగ్రజాయ నమః గండకీపత్రం సమర్పయామి, గుహాగ్రజాయ నమః అపా మార్గపత్రం సమర్ప, ఇభవక్త్రాయ నమః శమీపత్రం సమర్పయామి, యామిగజకర్ణాయ నమః, వినాయకాయనమః అశ్వత్థపత్రం సమర్పయామి, తులసీపత్రం సమర్పయామిఏకదంతాయ నమః

సురసేవితాయనమః అర్జునపత్రం సమర్పయామి, చూతపత్రం సమర్పయామి వికలాయనమః, కపిలాయనమః అర్కపత్రం సమర్పయామి, కరవీర పత్రం సమర్పయామిభిన్న దంతాయనమః ఓం గం గణపతయేనమఃశ్రీ గణేశ్వరాయ నమః విష్ణుక్రాంత పత్రం సమర్ప యామి, ఏకవింశతిపత్రాణి సమర్పయామి.

(పై మంత్రమును చదువుతూ తదేక ధ్యానముతో పత్రములతో నర్చించవలెను)

అక్షతలు, పువ్వులతో క్రింది అష్టోత్తర శతనామపూజ చేయవలెను

ఓం శ్రీమహాగణాధిపతయేనమః అష్టోత్తర శతనామ పూజాం కరిష్యే

ప్రతి నామమునకు ముందు "ఓం" అని చివర "నమః" అని చేర్చి చదవవలెను

ఓం గజాననాయ నమః, గణాధ్యక్షాయ, విఘ్నరాజాయ, వినాయకాయ, ద్వైమాతురాయ, ద్విముఖాయ, ప్రముఖాయ, సుముఖాయ, కృతినే, ప్రథమాయ, ప్రాజ్ఞాయ, విఘ్నకర్త్రే, విఘ్నహంత్రే, విశ్వనేత్రే, విరాట్పతయే, శ్రీపతయే, వాక్పతయే, శృంగారిణే, సర్వకర్త్రే, సర్వనేత్రే, సర్వసిద్ధిప్రదాయ, సర్వసిద్ధయే, పంచహస్తాయ, పార్వతీనందనాయ, ఓంసత్యధర్మిణే నమః, సఖ్యేసరసాంబు నిధయే, నిధయే, ప్రభవే, కుమారగురవే, అక్షోభ్యాయ, సుప్రదీపాయ, సుఖనిధాయే, సురాధ్యక్షాయ, సురారిఘ్నాయ, మహాగణపతయే, మాన్యాయ, మహాకాలాయ, మహాబలాయ, హేరంబాయ, లంబజఠరాయ, హ్రస్వగ్రీవాయ, మహోదరాయ, మదోత్కటాయ, పుష్కరోత్క్షిప్త, అగ్రగణ్యాయ, అగ్రపూజ్యాయ, అగ్రగామినే, మంత్రకృతే, చామీకరప్రభాయ, పరస్మై, సర్వోపాస్యాయ, అప్రాకృతపరాక్రమాయ, యక్షకిన్నర సేవితాయ, విఘాతకారిణే, మహేశాయ, దేశాంగాయ, మణికింకిణీ మేఖలాయ, సమస్తదేవతా మూర్తయే, సహిష్ణవే, సతతోత్థితాయ, కుంజరాసురభంజనాయ, ప్రమోదాయ నమః,



మోదకప్రియాయ, శాంతిమతే, కపిత్థవన ప్రియాయ, బ్రహ్మచారిణే, బ్రహ్మరూపిణే, మహావీరాయ, మంత్రిణే, మంగళస్వరాయ, ప్రమథాయ, గంగాసుతాయ, గణాధీశాయ, గంభీరనినదాయ, వటవే, ధృతిమతే, కామినే, అభీష్టవరదాయ, జ్యోతిషే, భక్తనిధయే, భావగమ్యాయ, మంగళప్రదాయ, అవ్యక్తాయ, ఆశ్రిత వత్సలాయ, శివప్రియాయ, శీఘ్రకారిణే, శాశ్వతాయ, బలాయ, బలోత్థితాయ, భవాత్మజాయ, పురాణపురుషాయ, పూష్ణే(ధారిణే), బ్రహ్మవిద్యావిధాయకాయ, జిష్ణవే, విష్ణుప్రియాయ, భక్తజీవితాయ, జితమన్మథాయ, ఐశ్వర్యకారణాయ, జ్యాయసే, విశ్వదృశే, కల్యాణగురవే, ఉన్మత్తవేషాయ, పరజితే, సమస్తజగదాధారాయ, సర్వైశ్వర్యప్రదాయ, ఆక్రాంతచిదచిత్ప్రభవే, శ్రీ విఘ్నేశ్వరాయ నమః.

**అథ:** దూర్వాయుగ్మపూజ , (గరిక, గడ్డి పోచల పూజ), గణాధిపాయనమః దూ ర్వాయుగ్మం పూజయామి। ఉమాపుత్రాయనమఃదూ ర్వాయుగ్మం పూజయామి। ఆఖువాహనా యనమః దూర్వాయుగ్మంపూజయామి॥ వినాయకాయనమః దూర్వాయుగ్మం పూజ యామి। ఈశపుత్రాయనమః దూర్వాయుగ్మం పూజ యామి। సర్వసిద్ధిప్రదాయకాయనమః దూర్వాయుగ్మం పూజయామి। ఏకదంతాయనమః దూర్వా యుగ్మం పూజమామి। ఇభవక్త్రాయనమః దూర్వా యుగ్మం పూజయామి। మూషికవాహనాయనమః దూర్వాయుగ్మం పూజయామి। కుమారగురవేనమః దూ ర్వాయుగ్మం పూజయామి।

**ధూపం:** శ్లో ॥ వనస్పత్యుర్ భవేర్ధివ్యై: నానాగంధై: సుసంయుత: । అఘ్రేయ స్సర్వ దేవానాం ధూపోయం

**ప్రతిగృహ్యతాం॥ ఓం శ్రీ**

మహాగణాధిపతయే నమః ధూప మాఘ్రా పయామి (సాంబ్రాణి /ఉదొత్తులు వెలిగించాలి) ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి (పళ్ళెం లో నీరు విడువవలెను)

దీపం: శ్లో॥ సాజ్యంత్రివర్తి సంయుక్తం వహ్నినాయోజితం ప్రియం గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహం భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే త్రాహిమాం నరకద్ఘోరా దివ్యజ్యోతి ర్నమోస్తుతే॥ ఓం శ్రీ మహాగణాధిపతయే నమః దీపందర్శయామి॥(దీపం ముందు అక్షింతలు వేసి నమస్కరించాలి) ధూప దీపానంతరం శుద్ధఆచమనీయం సమర్పయామి।

నైవేద్యం: శ్లో॥ ఓం భూర్భువస్సువ:। ఓం తత్సవితుర్వరేణ్యం। భర్గోదేవస్య ధీమహి। ధియోయోన: ప్రచోదయాత్॥

శ్లో॥ (పగలైనచో)సత్యంత్వర్తేన పరిషించామి। (రాత్రిఅయినచో)ఋుతంత్వాసత్యేన పరిషించామి। అమృతమస్తు అమృతోపస్తరణమసి॥ (పుష్పంతో నైవేద్యమునకు ఉంచిన పదార్థములపై ఉదకం జల్లి నైవేద్యం సమర్పిస్తూ) ఓంప్రాణాయస్వాహా, ఓం అపానాయస్వాహా, ఓంవ్యానాయస్వాహా, ఓం ఉదానాయస్వాహా, ఓం సమానాయ స్వాహా (అనితిరిగి ఉదకం జల్లి)మధ్యేమధ్యే పానీయం సమర్పయామి, అమృతాపిధానమసి, ఉత్తరా పోశనం సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి, పాదౌప్రక్షాళయామి (అనిచెప్పాలి). (కొబ్బరి కాయకు నారికేళం అనియు, అరటిపండుకు కదళీఫలం అనియు, బెల్లంనకు గుడం అనియు ,పెసరపప్పును ముద్గసూపం అనాలి).

తాంబూలం: శ్లో॥ పూగీఫలైశ్చ కర్పూరైర్నాగవల్లీ దళైర్యుతంముక్తాచూర్ణసమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం।ఇతి తాంబూలం సమర్పయామి. (ఒకటి లేదా మూడు ఆకులు,ఫలం,దక్షిణ పెట్టాలి).

శ్లో॥ ఓం గణానాం త్వాగణపతిగ్ హవామహే కవిం కవీనాముపవశ్రవస్తమమ్। జ్యేష్ఠరాజం బ్రహణాం బ్రహ్మణస్పత అనశృణ్వన్నూతిభిస్సీద సాధనమ్॥ సుముఖశ్చై ఏకదంతైశ్చ కపిలొగజకర్ణక:, లంబో దరశ్చవికటో విఘ్నరాజో గణాధిపా:, ధూమకేతుర్గణాధ్యక్ష: ఫాలచన్ద్రో గజానన:, వక్రతుండ:శూర్పకర్ణో హేరమ్బ: స్కంధపూర్వజ:- ఇతి సువర్ణమంత్రపుష్పం సమర్పయామి.

**క్షమాపణ:** ఆయుర్దేహి, యశో దేహి, శ్రియం సౌఖ్యంచ, దేహిమే పుత్రాన్ పౌత్రాన్, ప్రపౌత్రాంశ్చ దే దేహిమే, గణనాయక:,మంత్రహీనం క్రియాహీనం భక్తి హీనం గణాదిప యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే॥

**ధారాదత్తం:** అనయా ధ్యానా వాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్సర్వాత్మక: శ్రీ గణాధిపతి దేవతా స్సుప్రీతా స్సుప్రసన్నా వరదా భవంతు (అక్షింతలు నీళ్ళు పళ్ళెంలో వదలాలి)

శ్లో ॥ సహస్ర పరమాదేవి శతమూలా శతాంకుర సర్వగ్ం హరతుమేపాపాం దూర్వాదుస్వప్ననాశని శ్రీగణాధిపతి దేవతా ప్రసాదం శిరసా గృహ్ణామి.(పూజచేసిన అక్షింతలు, పువ్వులు శిరస్సుపై వేసుకొనవలెను.

(ఈ క్రింది మంత్రముతో విఘ్నేశ్వరుని తూర్పువైపుగాని, ఉత్తరం వైపుగాని కదిపి వదలి వేయవలెను)

మం॥ యజ్ఞేన యజ్ఞమయజన్త దేవా:। తాని ధర్మాణి ప్రథమాన్యాననన్। తేహనాకం మహిమానస్స చంతే। యత్రపూర్వే సాధ్యాస్సంతిదేవా:॥ గణపతిం యథాస్థానం ఉద్వాసయామి. శోభనార్థే పునరాగమనాయచ. వినాయకాయనమః నమస్తుభ్యం గణేశాయనమస్తే విఘ్ననాశన ఈప్సితంమే వరం దేహి పరత్రచ పరాంగతి (పూజచేసిన పువ్వు తలమీద ధరించాలి)

**నీరాజనం** : శ్లో॥ ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూరశకలైస్థథా, నీరాజనం మయాదత్తం గృహాణ వరదో భవ, నిరాజనం సమర్పయామి॥ (హారతి చూపించాలి)

**ప్రార్థన** : వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ నిర్విఘ్నం కురమే దేవ సర్వకార్యేషు సర్వదా, వాయనదానం॥ గణేశ ప్రతిగృహ్ణాతు గణేశో వైదదాతిచ, గణేశస్తారకో ద్వాభ్యాం గణేశాయ నమో నమః ప్రతిగ్రహమంత్ర వినాయకస్య ప్రతిమాం వస్త్రయుగ్మ సమన్వితాం, తుభ్యం దాస్యామి విప్రేంద్ర యథోక్తఫలదో భవ ప్రతిమా దానం॥

ప్రసీద దేవదేవేశ ప్రసిద్ధ గణనాయక, ప్రదక్షిణం కరోమి త్వాం ఈశపుత్ర నమోస్తుతే॥

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ. పదేపదే ప్రదక్షిణ నమస్కారాన్సమర్పయామి॥ యశ్యస్మృత్యాచ నామోక్త్యా తవః పూజాక్రియాదిషు॥ న్యూనం సంపూర్ణతాం యాంతి సద్యోవందే తమ మచ్యుత వరదో భవంతు॥ పూజా విధానం సంపూర్ణం.

శ్రీ గణేశ జయగణేశ జయ జయ గణేశ ఓం గం గణపతయే నమః

## శ్రీ వినాయక వ్రత కథ
## గణపతి జననము:

సూతమహర్షి శౌనకాది మునులకు ఇట్లు చెప్పిరి. గజముఖుడైన అసురుడొకడు తన తపస్సుచే శంకరుని మెప్పించి కోరరాని వరము కోరినాడు. తనను ఎవరూ వధింపజాలని శక్తినిమ్మని, శివుడు తన ఉదరమునందే నివసించవలెనని కోరినాడు. ఆ ప్రకారము శివుడు అతడి కుక్షియందు బందీ అయినాడు. అతడు అజేయుడైనాడు. భర్తకు కల్గిన ఈ స్థితి పార్వతీదేవికి చాలా దుఃఖ హేతుకమైనది. జగత్తుకు శంకరుడు లేని స్థితి యది. జగన్మాతయగు పార్వతి భర్తను విడిపించు ఉపాయమునకై విష్ణువు నర్థించినది. విష్ణువు గంగిరెద్దువాని వేషము ధరించినాడు. నందీశ్వరుని గంగిరెద్దుగా వెంటతీసుకొని వెళ్ళాడు. గంగిరెద్దునాడించి గజముఖాసురుని మెప్పించినాడు. గజముఖాసురుడు ఆనందముతో 'ఏమి కావలయునో కోరుకోమన్నాడు.' విష్ణుదేవుని వ్యూహము ఫలించినది. నీ ఉదరమునందున్న శివుని కొర్కై ఈ నందీశ్వరుడు వచ్చినాడు. శివుని నందీశ్వరుని వశము చేయుమన్నాడు. గజముఖాసురునికి శ్రీహరి వ్యూహమర్థమయింది. తనకు అంత్యకాలము దాపురించినదని గుర్తించినాడు. అయినా మాట తప్పుట కుదరదు. కుక్షియందున్న శివుని ఉద్దేశించి ప్రభూ శ్రీహరి ప్రభావమున నా జీవితము ముగియుచున్నది.

నాయనంతరం నా శిరస్సు త్రిలోక పూజితమగునట్లు నాచర్మమును నిరంతరము నీవు ధరించునట్లు అనుగ్రహించవలసింది అని ప్రార్థించి తన శరీరమును నందీశ్వరుని వశము చేశాడు. నందీశ్వరుడు యుదరమును చీల్చి శివునికి అందుండి విముక్తి కలిగించినాడు. శివుడు గజాముఖాసురుని శిరమును, చర్మమును తీసుకొని స్వస్థానోన్ముఖుడైనాడు. అక్కడ పార్వతి భర్త రాకను గురించి విని పరమానందముతో భర్తకు స్వాగతము పలుకుటకై సన్నాహమందున్నది. తనలో తాను ఉల్లసిస్తూ, స్నానాలంకారముల ప్రయత్నములో తనకై ఉంచిన నలుగుపిండితో పరధ్యానముగా ఒక ప్రతిమను చేసింది. అది చూడముచ్చటైన బాలుడిగా కనిపించినది. దానికి ప్రాణ ప్రతిష్ట చేయవలెననిపించినది. అంతకు పూర్వమే ఆమె తన తండ్రియగు పర్వతరాజు ద్వారా గణేశమంత్రమును పొందింది. ఆ మంత్రముతో ఆ ప్రతిమకు ప్రాణప్రతిష్టచేసింది.

ఆ దివ్యసుందర బాలుని వాకిట నుంచి, తన పనులకై లోనికి వెళ్ళింది. శివుడు తిరిగి వచ్చాడు. వాకిట ఉన్న బాలుడు అతనిని అభ్యంతర మందిరములోనికి పోనివ్వక నిలువరించినాడు. తన మందిరమున తనకే అటకాయింపా! శివుడు రౌద్రముతో ఆ బాలుని శిరచ్ఛేధము చేసి లోనికేగినాడు. జరిగిన దానిని విని పార్వతి విలపించింది. శివుడు చింతించి వెంటనే తన వద్ద నున్న గజముఖాసురుని శిరమును ఆ బాలుని మొండెమునకు అతికి ఆ శిరమునకు శాశ్వతత్వమును, త్రిలోకపూజనీయతను కలిగించాడు. గణేశుడు గజానునుడై శివపార్వతుల ముద్దుల పట్టియైనాడు. విగతజీవుడైన మూషికాసురుడు అనింద్యుడై మూషికరూపమున వినాయకుని వాహనమై శాశ్వత స్థానము పొందాడు.

గణపతిని ముందు పూజించాలి: గణేశుడు అగ్రపూజనీయుడు. ఆది దేవుడు విఘ్నేశ్వరుడు కాని ప్రకృతి గజాననమూర్తి మాటేమిటి? ఈ గజాననునికి ఆ స్థానము కలుగవలసి ఉంది. శివుని రెండవ కుమారుడైన కుమారస్వామి తనకు ఆ స్థానమును కోరినాడు. శివుడు ఇరువురికి పోటీపెట్టినాడు. మీలో ఎవరు ముల్లోకముల లోని పవిత్రనదీ స్నానాలు చేసి ముందుగా నావద్దకు వచ్చెదరో వారికి ఈ ఆధిపత్యము లభిస్తుందన్నాడు. కుమారస్వామి వేగముగా, సులువుగా సాగివెల్లాడు. గజాననుడు మిగిలి పోయాడు. త్రిలోకముల పవిత్రనదీస్నాన ఫలదాయకమగు ఉపాయమర్థించినాడు. వినాయకుని బుద్ధిసూక్ష్మతకు మురిసిపోయిన పరమశివుడు అట్టిఫలదాయకమగు నారాయణమంత్రమును అను గ్రహించాడు. నారములు అనగ జలములు. జలములన్నియు నారాయణుని ఆధీనాలు. అనగా ఆ మంత్ర అధీనములు, మంత్ర ప్రభావముచేత ప్రతీ తీర్థస్నానమందును కుమారస్వామి కన్నా ముందే వినాయకుడు ప్రత్యక్షముగా కాజొచ్చాడు. వినాయకునికే ఆధిపత్యము లభించింది.

చంద్రుని పరిహాసం: గణేశుడు జ్ఞానస్వరూపి, అగ్రపూజనీయుడు, జగద్వంద్యుడూ, ఈ విషయమును విస్మరించిన చంద్రుడు వినాయకుని వింతరూపమునకు విరగబడి నవ్వాడు. (చంద్రుడు మనస్సుకు సంకేతము) ఫలితముగా లోకమునకు చంద్రుడనుసరణీయుడైనాడు. అతని మాన్యత నశించింది. నింద్యుడయి నాడు. అతడిపట్లలోకము విముఖత వహించాలి. అనగా తనని చూడరాదు. చూచిన యెడల అజ్ఞానముతో నింద్యుడయినట్లే. లోకులు కూడా అజ్ఞానులు, నింద్యులు అవుతారు. నిందలకు గురియౌతారు. చంద్రునికి కలిగిన శాపము లోకమునకు కూడా శాపమైనది. లోకులు చంద్రుని చూడకుండుటెట్లు? నీలాపనిందలమధ్య సవ్యముగా సాగుట ఎట్లు? చంద్రుడు జరిగిన పొరపాటుకు పశ్చాత్తాపము చెందాడు. లోకులును ఈ శాపము నుండి విముక్తికై దేవదేవుని అర్థించినాడు.

కరుణామయుడగు ఆ దేవుడు విముక్తికై ఉపాయము సూచించినాడు. భాద్రపద శుద్ధచవితి నాడు తన పూజచేసి తన కథను చెప్పకొని అక్షతలు శిరమున ధరించిన యెడల నిష్కళంక జీవితములు సాధ్యమగునని అనుగ్రహించినాడు. ఇది ఎల్లరికి విధియని వక్కాణించబడినది. దీనిలో ఏమరుపాటు ఎంతటి వారికైనా తగదని శ్యమంతకమణ్యో పాఖ్యానము ద్వారా మరింత స్పష్టము చేయబడినది.

**చంద్రదర్శనం - నీలాపనింద:**

ఒకానొక వినాయక చతుర్థి సందర్భమున శ్రీ కృష్ణపరమాత్మ పాలలో చంద్రబింబమును చూచుట సంభవించినది. దాని దుష్ఫలితము అయనకు తప్పలేదు. సత్రాజిత్తను నాతడు సూర్యోపాసనచే శ్యమంతకమను మణిని సంపాదించాడు. దినమునకు ఎనిమిది బారువులు బంగారము నీయగల మణియది. అంతటి శక్తివంతమైన మణిపరిపాలకుని వద్ద ఉండదగినదని ధర్మజ్ఞుడగు శ్రీ కృష్ణుడు భావించాడు. ఆ విషయము సత్రాజిత్తునకు సూచించాడు. అతనికి ఆ సూచన రుచించలేదు. అనంతరము సత్రాజిత్తు తమ్ముడగు ప్రసేనుడు విలాసముగా ఆ మణిని ధరించి వేటకై అడవికి వెళ్ళినాడు. అది అతనికి నాశనహేతువైనది. ఆ మణిని చూచి మాంసఖండమని భ్రమించిన సింహమొకటి అతడిని వెంటాడి చంపి మణిని నోటకరుచుకొని పోయినది. నిజము తెలియని సత్రాజిత్తు మణి ప్రలోభముతో శ్రీ కృష్ణుడే తన తమ్ముని చంపి అపహరించాడని అనుమానించి నిందపాలుచేశాడు. ఆ నింద బాపుకొనుట శ్రీ కృష్ణునికి కర్తవ్యమైనది. అడవిలో అన్వేషణ సాగించాడు. ఒక చోట ప్రసేనుని కళేబరము కనిపించింది. అంతట కనిపించిన సింహపు కాలిజాడల వెంట సాగివెళ్ళాడు. ఒక ప్రదేశమున సింహము, భల్లూకము పోరాడిన జాడలు కనిపించాయి. శ్రీ కృష్ణుడు భల్లూకపు కాలిజాడల వెంట వెళ్ళాడు. అవి ఒక గుహలోకి వెళ్ళాయి. గుహలో ఒక బాలికయున్న ఊయల తొట్టికి మణివేలాడగట్టబడి ఉన్నది. శ్రీ కృష్ణుడు ఆ మణిని అందుకున్నాడు. ఇంతలో భయంకరముగా అరచుచు ఒక భల్లూకం అతనిపై బడింది. భీకర సమరం సాగింది. ఒక దినముకాదు రెండు దినములు కావు ఇరువది దినములు. క్రమంగా ఆ భల్లూకమునకు శక్తి క్షీణించజొచ్చింది.

**శ్యమంతకమణి - సత్య భామామణి:** అది సామాన్యభల్లూకముకాదు. మహాభక్తుడు, శక్తిమంతుడైన జాంబవంతుడు. రామాయణ కాలము నాటి ఆ జాంబవంతుడు కర్మబంధములు విడివడక నిలిచియున్నాడు. అజేయుడాతడు. ఎవరివల్లను అతడు క్షీణబలుడగు ప్రశ్నేలేదు. ఒక్క శ్రీ రామచంద్రుని వల్లనే అది సాధ్యము. ఈ విషయం తెలిసిన జాంబవంతుడు తాను ఇన్ని దినములు పోరాడుతున్నది శ్రీ రామ చంద్రునితోనేనని గుర్తించి స్తోత్రముచేయ నారంభించినాడు. ఇది త్రేతాయుగపు గాథ. ఇది ద్వాపర యుగము. ఆ యవతారములో జాంబవంతుని సేవలకు మెచ్చిన శ్రీ రామచంద్రుడు ఒక వరము కోరు కొమ్మనగా అవివేకముతో జాంబవంతుడు స్వయముగా శ్రీరామచంద్రునితో ద్వంద్వ యుద్ధమును కోరినాడు. ఇది శ్రీరామకార్యము గాదు కాన అపుడు నెరవేరలేదు. అవివేకముతో కోరిన జాంబవంతునకు దీర్ఘకాల కర్మపరిపక్వమయినది. నేడీ రూపమున ఆ ద్వంద్వ యుద్ధము సంఘటిల్లింది. అవివేకము వైదొలగినది. అహంభావము నశించినది. శరీరము శిథిలమయినది. జీవితేచ్ఛ నశించింది. శ్రీ కృష్ణపరమాత్మ రూపమున తన్ననుగ్రహించిన ఆ శ్రీ రామచంద్రునకు ప్రణమిల్లి ఆ మణిని, ఆ మణితోపాటు తన కుమార్తె జాంబవతిని అప్పగించి కర్మబంధ విముక్తి పొందాడు జాంబవంతుడు. శ్రీ కృష్ణుడు మణిని తీసుకుని నగరమునకు వెళ్ళి పురజనులను రావించి జరిగిన యదార్థమును వివరించి నిందబాపుకున్నాడు. నిజము తెలిసిన సత్రాజిత్తు కూడా పశ్చాత్తాపము చెంది మణిని తన కుమార్తెయగు సత్యభామను శ్రీ కృష్ణునికిచ్చి వివాహము చేశాడు. ధర్మజ్ఞుడగు కృష్ణుడు మణిని నిరాకరించి సత్యభామను స్వీకరించాడు. వినాయక వ్రతముచేయక, చంద్ర బింబము చూచుట వలన జరుగు విపరీతమును స్వయముగా అనుభవించిన శ్రీ కృష్ణపరమాత్మ లోకుల యెడల పరమదయాళు వై భాద్రపద శుద్ధ చవితినాడు వినాయకుని యథాశక్తి పూజించి ఈ శ్యమంతకమణి కథను అనగా అందలి హితబోధను చెప్పకొని, గణేశతత్వము పట్ల భక్తివిన యములతో శిరమున అక్షతలు ధరించిన ఎడల నాడు చంద్ర దర్శనము చేసినను, నిష్కారణ నిందా భయముండదని లోకులకు వరము ఇచ్చినాడు. అది మొదలు మనకు శ్యమంతకమణి గాథను వినుట సంప్రదాయమైనది.

**(కథాక్షతలు ధరించిన యడల నీలాపనిందలు తొలగును తప్పక అక్షతలు వేసుకోండి)**

**సమాప్తం**

# పంచముఖ ఆంజనేయ స్వామి గుడిలో బండారు ప్రత్యేక పూజలు





**పరవాడ, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తు వేయాలని ఆ భగవంతుని కోరుకుంటూ మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ మూర్తి పరవాడ సినిమా హాల్ జంక్షన్లో ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మాజీ జడ్పీటీసి పైలా జగన్నాథరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పల నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న, మహిళ అధ్యక్షురాలు వరలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు పైలా సన్యాసిరావు మాస్టారు, అట్టా సన్యాసి అప్పారావు, పైల రామచంద్రరావు, పైలా బుజ్జీ, గొర్లి కనకారావు, రథాల సన్యాసిరావు, పైలా కృష్ణ, గండి మహేష్, ఎల్ఐసి ప్రసాద్, బొద్దపు అయ్యబాబు, అబి, మంత్రి గిరి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తిరుమలలో మరోసారి భద్రతా వైఫల్యం



తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మాండ నాయకుడి బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరగనుంది. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ఇదే సమయంలో శ్రీవారి ఆలయం వద్ద భద్రతా వైఫల్యం మరోసారి బట్టబయలైంది. ఆలయ మహాద్వారం వద్ద మహారాష్ట్రకు చెందిన భక్తులు సెల్‌ఫోన్‌తో ఫోటోలు తీసుకున్నట్లు గుర్తించారు.

తిరుమలలో ఏడాది అధికమాసం ఉన్న కారణంగా సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. వేంకటేశ్వర స్వామి వారి దివ్యమైన ఆశీస్సులను భక్తులందరికీ అందించేందుకు శ్రీవారి బ్రహ్మోత్సవాలను టీటీడీ నిర్వహిస్తుంది. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. గరుడవాహనసేవ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. భక్తులందరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా శ్రీవారి వాహన సేవలతో పాటు మూలవిరాట్ దర్శనం కల్పించేందుకు టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేశాయి.

ఈ సమయంలోనే తిరుమల శ్రీవారి ఆలయం వద్ద భద్రతా వైఫల్యం మరోసారి బట్టబయలైంది. ఆలయ మహాద్వారం వద్ద మహారాష్ట్రకు చెందిన భక్తులు సెల్‌ఫోన్‌తో ఫోటోలు తీసుకున్నారు. అయినప్పటికీ టీటీడీ భద్రతా సిబ్బంది పట్టించుకోని పరిస్థితి. ఆలయం వెలుపలికి వచ్చిన సమయంలో సెల్‌ఫోన్ ఎక్కడిదంటూ భక్తులను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా తమ డ్రైవర్ సెల్‌ఫోన్ ఇవ్వడంతో ఫోటోలు తీసుకున్నామని భక్తులు చెప్పారు. అయితే భక్తులను మీడియా ప్రతినిధులు ప్రశ్నించడాన్ని చూసి భక్తుల వద్ద ఉన్న సెల్‌ఫోన్ విజిలెన్స్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కాగా శ్రీవారి ఆలయం వద్ద భద్రతా వైఫల్యం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఒక భక్తుడు సెల్ ఫోన్‌ను ఆనంద నిలయం వరకు తీసుకెళ్లాడు. ఆనంద నిలయాన్ని చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఈ సంఘటన సంచలనంగా మారింది. ఆ తరువాత ఆ భక్తుడిని గుర్తించారు. ఇప్పుడు అదే తరహాలో మరో భక్తుడు మొబైల్‌తో ఆలయం ప్రాంగణంలోకి వచ్చినట్లు గుర్తించారు. తిరుమలలో భద్రత పటిష్టంగా ఉంటుంది. అనేక చోట్ల భద్రతా సిబ్బంది తనిఖీలు ఉంటాయి. క్యూ లైన్ల వద్ద భక్తుడిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపిస్తారు. మరి అక్కడ కూడా సెల్ ఫోన్‌ను గుర్తించలేదనే అంశం పైన విచారణ జరుగుతోంది. సెప్టెంబర్ 18వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. సాయంత్రం 6.15 నుండి 6.30 గంటల మధ్య మీన లగ్నంలో శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నాయి.

# బాలీవుడ్‌లో కలకలం రేపిన బెట్టింగ్ యాప్ స్కామ్




దిల్లీ: దేశంలో బెట్టింగ్ యాప్ మాటున జరుగుతున్న స్కామ్ ఒకటి వెలుగుచూసింది. మహాదేవ్ బెట్టింగ్ యాప్ ముసుగులో హవాలా మార్గంలో సొమ్ము తరలిస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. రూ.417 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ సీజ్ చేసింది. ఈ కేసులో బాలీవుడ్‌కు చెందిన పలువురి పేర్లు తాజాగా వెలుగుచూడడం కలకలం రేపుతోంది. మహాదేవ్ బెట్టింగ్ యాప్ నిర్వాహకుల్లో ఒకరి పెళ్లికి వీరు హాజరవ్వడమే దీనికి కారణం. దీంతో వారికి ఈడీ సమన్లు జారీ చేసే అవకాశం ఉందని వార్తలొస్తున్నాయి.

సౌరభ్ చంద్రఖర్, రవి ఉప్పల్ దుబాయ్ కేంద్రంగా దేశంలో మహదేవ్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ముసుగులో మనీలాండరింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఈడీ గుర్తించింది. ఈ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న కోల్‌కతా, భోపాల్, ముంబయి వంటి తదితర నగరాల్లో సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్‌కు సంబంధించి కొన్ని ఆధారాలు సంపాదించింది. మొత్తం రూ.417 కోట్ల ఆస్తులను ఈడీ సీజ్ చేసింది. బెట్టింగ్ యాప్ ద్వారా వచ్చే మొత్తాన్ని ఆఫ్‌షోర్ ఖాతాలకు తరలించేందుకు హవాలా మార్గాన్ని అనుసరిస్తున్నట్లు ఈడీ వెల్లడించింది. కొత్త యూజర్లను ఆకట్టుకోవడానికి ఈ బెట్టింగ్ యాప్ పెద్ద ఎత్తున ప్రకటనల కోసం ఖర్చు చేసినట్లూ తెలిపింది.

**వివాహానికి రూ.200 కోట్లు**

మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లలో ఒకరైన సౌరభ్ చంద్రఖర్, వివాహం ఈ ఏడాది ఫిబ్రవరిలో యూఏఈలో జరిగింది. ఇందుకోసం రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది. బాలీవుడ్ సెలబ్రిటీలను ఆహ్వానించినట్లు ఈడీ గుర్తించింది. ఈ వివాహ వేడుకకు బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్, సన్నీ లియోనీ, నేహా కక్కర్, అతిఫ్ అస్లమ్, రహత్ ఫతేహ్ అలీ ఖాన్, అలీ అస్గర్, విశాల్ దద్లానీ తదితరులు హాజరయ్యారు. వీరి కోసం ఓ ప్రైవేటు జెట్‌ను సైతం ఏర్పాటు చేసినట్లు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ఈ కార్యక్రమం కోసం ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీకి రూ.112 కోట్లు హావాలా మార్గంలో నిర్వాహకులు చెల్లించినట్లు ఈడీ గుర్తించింది. ఒక్క హోటల్ గదుల కోసమే రూ.42 కోట్లు వెచ్చించినట్లు తెలిసింది. మరో నిర్వాహకుడు రవి ఉప్పల్ నిర్వహించిన మరో పార్టీకి బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరైనట్లు తెలిసింది. ఈ క్రమంలో హవాలా మార్గంలో వచ్చిన సొమ్మును బాలీవుడ్ సెలబ్రిటీలకు ఈవెంట్ మేజ్‌మెంట్ సంస్థలు చెల్లింపులు చేసినట్లు తెలిసింది. దీంతో బాలీవుడ్ సెలబ్రిటీలకూ ఈడీ సమన్లు ఇచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తున్నాయి.

# రైళ్ల రద్దు, మళ్లింపు

దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా ఈ క్రింది రైళ్లు రద్దు చేయబడ్డాయి

**రద్దైన రైళ్ళ వివరాలు:**

1. 18.09.2023 నుండి 24.09.2023 వరకు రాజమండ్రి నుండి బయలుదేరే రైలు నెం. 07466 రాజమండ్రి-విశాఖపట్నం ప్యాసింజర్ రద్దు చేయబడుతుంది.
2. 18.09.2023 నుండి 24.09.2023 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే 07467 విశాఖపట్నం-రాజమండ్రి ప్యాసింజర్ ప్రత్యేక రైలు రద్దు చేయబడుతుంది.
3. రైలు నెం. 17239 గుంటూరు-విశాఖపట్నం సింహాద్రి ఎక్స్‌ప్రెస్ 18.09.2023 నుండి 24.09.2023 వరకు గుంటూరు నుండి బయలుదేరుతుంది.
4. 19.09.2023 నుండి 25.09.2023 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 17240 విశాఖపట్నం-గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
5. 18.09.2023, 19.09.2023, 20.09.2023, 22.09.2023 & 23.09.2023 తేదీల్లో విశాఖపట్నం-విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు నెం. 22701 విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది.
6. రైలు నం. 22702 విజయవాడ-విశాఖపట్నం ఉదయ్ ఎక్స్‌ప్రెస్ 18.09.2023, 19.09.2023, 20.09.2023, 22.09.2023 & 23.09.2023 తేదీలలో విజయవాడ నుండి బయలుదేరే ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
7. 18.09.2023 నుండి 24.09.2023 వరకు గుంటూరు నుండి బయలుదేరే రైలు నెం. 17243 గుంటూరు-రాయగడ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
8. 19.09.2023 నుండి 25.09.2023 వరకు రాయగడ నుండి బయలుదేరే రైలు నెం. 17244 రాయగడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
9. 18.09.2023 నుండి 24.09.2023 వరకు మచిలీపట్నం నుండి బయలుదేరే రైలు నెం, 17219 మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
10. 19.09.2023 నుండి 25.09.2023 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 17220 విశాఖపట్నం-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

**రైళ్ల మళ్లింపు:**

కింది రైళ్లు నిడదవోలు-భీమవరం టౌన్-గుడివాడ-విజయవాడ మీదుగా దారి మళ్లించిన మార్గంలో కాకుండా నిడదవోలు-ఏలూరు-విజయవాడ మీదుగా నడుస్తాయి.

1. 17.09.2023 నుండి 22.09.2023 వరకు ధన్‌బాద్ నుండి బయలుదేరే రైలు నెం. 13351 ధన్‌బాద్-అలెప్పి బొకారో ఎక్స్‌ప్రెస్ దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. స్టాపేజ్ తాడేపల్లిగూడెం, ఏలూరును తొలగించింది.
2. రైలు నెం. 12889 టాటా నగర్-ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ 22.09.2023న టాటా నగర్ నుండి బయలుదేరుతుంది.
3. 21.09.2023న టాటా నుండి బయలుదేరే రైలు నం. 18111 టాటా-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ఆగిపోవడం ఏలూరును తొలగించింది.
4. 17.09.2023 & 19.09.2023 తేదీలలో హటియా నుండి బయలుదేరే రైలు నెం. 12835 హతియా-%హవీఎ% బెంగళూరు ఎక్స్‌ప్రెస్ దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది.
5. 20.09.2023న జసిదిహ్ నుండి బయలుదేరే రైలు నెం. 12376 జసిదిహ్-తాంబరం ఎక్స్‌ప్రెస్ దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ఆగిపోవడం ఏలూరును తొలగించింది.
6. రైలు నెం. 22837 హతియా-ఎర్నాకులం %ూజ% ఎక్స్‌ప్రెస్ 18.09.2023న హటియా నుండి బయలుదేరి దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ఆగిపోవడం ఏలూరును తొలగించింది.

ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని రైల్వే అధికారులు అభ్యర్థించారు.

# కస్తూరి అంటే!?

కస్తూరి జింక కస్తూరిని తయారుచేసే గ్రంధి కలిగి ఉంటుంది.

"కస్తూరీ తిలకం లలాట ఫలకే
వక్షస్థలే కౌస్తుభం నాసాగ్రే నవమౌక్తికం
కరతలే వేణుం కరే కంకణం
సర్వాంగే హరి చందనం చ కలయమ్
కంఠేచ ముక్తావళిం గోపస్త్రీ పరివేష్టితో
విజయతే గోపాల చూడామణి"

అంటూ చిన్నప్పుడు అందరూ నేర్చుకుని శ్రీ కృష్ణుడిని స్తుతించే ఉంటారు కదూ. ఆ సమయంలో...

ముందు నీకొచ్చిన సందేహం ఏంటి అంటారా? ఈ కస్తూరి అనేది తిలకం పేరా? లేక తిలకాన్నే కస్తూరి అంటారా? అదొక తిలకం బదులు వాడే ఆభరణమా? కస్తూరి అంటే ఏమిటి? అని.

పూర్వ కాలంలో మరియు పురాణాలలో కూడా దీని ప్రస్తావన ఉంది. వాటిల్లో దీనిని అలంకారానికి, సుగంధ పరిమళానికి, ఆరోగ్యానికి, హోమాలకి రక రకాలుగా వాడినట్లు చెప్పబడింది.

మనకి తెలిసున్నంతవరకు లేదా విన్నంత వరకు దీని ప్రస్తావన ఎక్కువగా కృష్ణుని వద్దనే విన్నాం కాని ఇది చూడండి.

"చారు చంపక వర్ణాభం హ్యేక వక్త్రం త్రిలోచనం
ఈషద్ధాస్య ప్రసన్నాస్యం రత్న స్వర్ణాది భూషితం
మాలతీ మలయాయుక్తం సద్రత్న ముకుటోజ్జ్వలం
సత్కంఠాభరణం చారు వలయాంగద భూషితం
వహ్నిశౌచేనాతులైన త్వతి సూక్ష్మేణ చారుణా
అమూల్య వస్త్ర యుగ్మేన విచిత్రేణాతి రాజితం
చందనాగరు కస్తూరి చారు కుంకుమ భూషితం రత్న
దర్పణ హస్తం చ కజ్జలోజ్జ్వలలోచనం"??

అందమయిన సంపెంగల కాంతి వంటి మేని కాంతితో ప్రకాశించేవాడు, ఒక ముఖము కలవాడు, మూడు కన్నులు కలవాడు, చిరునవ్వుతో కూడిన ప్రసన్నమైన ముఖము కలవాడు, బంగారు రత్నాభరణములతో అలంకరింపబడిన వాడు, మల్లె మాలలను ధరించినవాడు, గొప్పవైన రత్నములతో పొదిగిన కిరీటముతో విరాజిల్లువాడు, మంచి కంఠహారమును ధరించినవాడు, సుందరమైన కంకణములు, అంగదములతో అలంకరింపబడినవాడు, అగ్నివలే ప్రకాశించే సాటిలేని సన్నని నూలుతో వడకిన రంగుల వస్త్రముల జంటతో ప్రకాశించువాడు, చందనము, అగరు, కస్తూరి, మంచి కుంకుమలతో అలంకరింప బడినవాడు, రత్నపుటద్దమును చేతియందు కలవాడు, కాటుకతో ఒప్పారు కన్నులు కలవాడు అయినటువంటి ఆ శివుడు కళ్యాణార్థం సర్వావిధ అలంకృతుడై తరలి వెళ్ళాడు అని శివపురాణంలో చెప్పబడింది. ఎంత అద్భుతమయిన వర్ణనో కదా! కేవలం కృష్ణుడి అలంకరణలో వినే కస్తూరిని శివుడు కూడా వాడటం జరిగిందని ఈ శ్లోకం ద్వారా తెలుస్తోంది!

"కస్తూరి తిలక తిద్దువె కాలిగె గెజ్జె కట్టువె
కాశీ పీతాంబర కొడువె కణ్ణిగె కాడిగె హచ్చువె"

అంటూ ఆ విష్ణువుని భజనలో కూడా కస్తూరిదే ప్రథమ స్థానం. కస్తూరిని శని, రాహు గ్రహాలకు రోహిణి, మూల, భరణి నక్షత్రాలకు హోమద్రవ్యము క్రింద వాడవలెనని శ్రీ విష్ణుధర్మోత్తర పురాణంలో చెప్పబడింది.

అలానే మణిద్వీపంలో కస్తూరి మృగాలు సంచరిస్తూ నిత్యం పరిమళాలను వెదచల్లుతూ ఉంటాయి అని మణిద్వీప వర్ణన (దేవీ భాగవతం)లో కూడా ఉంది. ఇన్నిటిలో ముఖ్య పాత్రను పోషించే కస్తూరి గురించి మరికొన్ని విషయాలు తెలుసుకుందాం.

వాస్తవానికి కస్తూరి అనేది అత్యంత ఖరీదయిన జంతు ఉత్పత్తులలో ఒకటి. కస్తూరికిలో వెల దాదాపు రెండున్నర లక్షల రూపాయలు!

పంతొమ్మిదవ శతాబ్దం చివరి వరకూ దీనిని సహజసిద్ధంగా తయారు చేసినా దానికున్న ఎన్నో ఉపయోగాల వలన కృత్రిమంగా కూడా దీనిని తయారుచేస్తున్నారు. కస్తూరికి ఆంగ్ల నామమయిన మస్క్. సంస్కృత పదమయిన ముష్క (వృషణాలు) నుండి ఉద్భవించింది.

ఇది మగ కస్తూరి జింక యొక్క ఉదరము మరియు పురుషాంగాల మధ్యన ఉండే ఒక ప్రత్యేక గ్రంధి నుండి వెలువడే పరిమళము.

కస్తూరిని పొందటం కోసం ఈ గ్రంధి మొత్తాన్ని జింక శరీరం నుండి వేరు చేస్తారు. బాగా పెరిగిన, ఆరోగ్యకరమయిన గ్రంధిలో నలభై శాతం కస్తూరి ఉంటుంది. ఈ గ్రంధిని బాగా ఎండపెట్టడం వలన అందులో దాగి ఉన్న ముదురు ఎరుపు రంగులో ఉండే కస్తూరి నలుపు రంగులోకి మారుతుంది. ఇలా మారినప్పుడు అది వాడకానికి సిద్ధమయినదని అర్థం. ఇంతకీ ఈ మగ జింక కస్తూరిని ఆడ జింకను ఆకర్షించుకోవడానికి తయారు చేసుకుంటుందిట. ప్రత్యుత్పత్తి కాలంలో (మే - జూన్) ఎక్కువ శాతం కస్తూరిని తయారు చేస్తుంది అని శాస్త్రవేత్తలు చెప్పారు. దీనిని టిబెట్, చైనా, తదితర ప్రాంతాలలో ఎక్కువగా తయారుచేస్తారు.

కృత్రిమంగా వీటిని పెద్ద మోతాదులో తయారు చేస్తున్నారు. ఆ ఇతర సంబంధిత పరిమళాలను కూడా కస్తూరి (ధవళ కస్తూరి) అనే పిలుస్తారు. అయితే ఇలాంటివి చాలా మటుకు అసలైన కస్తూరి కంటే భిన్నమైన రసాయన పదార్థాల నుండి ఉత్పన్నమై ఉండవచ్చు కూడా. కస్తూరి జింక కాకుండా ఇతర జంతువుల యొక్క గ్రంధి స్రావకాలు, కస్తూరిని పోలిన పరిమళాన్ని వెదజల్లే అనేక మొక్కల యొక్క స్రావకాలు, ఈ వాసన కలిగిన కృత్రిమ పదార్థాలను కూడా కస్తూరి అనే భావిస్తున్నారు జనాలు. కస్తూరిలో ఆ స్వభావ సిద్ధమైన వాసనకు ప్రధాన కారణమైన ఆర్గానిక్ కాంపౌండు మస్కోన్.

దీనికి ఉన్న ప్రాముఖ్యమయిన పరిమళాన్ని గుర్తించిన యూరోపియన్లు దానిని perfumes తయారీలో వాడుతారుట.

అదే కాక దానికున్న పరిమళం వలన అగరుబత్తులు, సాంబ్రాణి అన్నిటికీ కస్తూరి పేరు పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. అందులో ఎంతవరకు నిజమయిన జింక కస్తూరిని కలుపుతారో తెలియదు.

సారంగ నాభి, కురంగ నాభి, జింక పొక్కిలి, ఏణమదము, ఇట్టి గోరోజనము, సహస్ర వేధి, లత, మోదిని, మొదలయినవి కస్తూరి రకములు.

ఆయుర్వేదములో కూడా కస్తూరి ప్రముఖ పాత్రని పోషిస్తోంది.

**ఎలా అంటే:**

01. చాలా కాలంగా కస్తూరి మాత్రలను తమలపాకు రసంలో నూరి తేనెలో కలిపి జలుబుకి, దగ్గుకి ఔషధంగా వాడుతున్నారు.

02. గర్భిణీ స్త్రీలకు కస్తూరిని ఎక్కువగా నొప్పులకి వాడతారు. వాతపు నొప్పులయితే తగ్గుతాయి, అదే పురిటి నొప్పులయితే కాన్పు జరుగుతుంది అని కస్తూరి రసం పట్టించే వారు.

03. వాతానికి అద్భుతమయిన మందు కస్తూరి. అందుకనే దీనిని తాంబూలంలో కలిపి తింటారు.

04. అజీర్ణం, కఫం, అతిసారం, అధికమయిన చెమట, బాలింత ఒంటి నొప్పులు, వాంతులు మొదలయినవాటికి ఇది పెట్టింది పేరు. తేనెతో కాని అల్లం రసంతో కాని పరగడపున పట్టిస్తారు.

05. మనిషి చనిపోయే ముందు శరీరం చల్లబడితే సారంగ నాభి కస్తూరిని పట్టిస్తే వేడి పుంజుకుని (మరి వాతాన్ని తగ్గించడానికి వాడతారు అంటేనే తెలుస్తోంది కదా చల్లదనాన్ని తగ్గించి వేడిని పెంచుతుంది అని!) మనిషి బ్రతుకుతాడని నమ్మిక.

06. గుండె జబ్బులు, ఉబ్బసం, ఆస్తమా, మూర్ఛ, నరాల బలహీనత, ధనుర్వాతం, పక్షవాతం, మొదలయినవాటికి ఇది చక్కని మందు.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి కానీ ముఖ్యమయినవి మాత్రం ఇక్కడ పెట్టాను. కస్తూరి శ్రేష్ఠతకి మారు పేరు అంటారు.

శ్రేష్టమయిన పసుపుని కస్తూరి పసుపు అనీ శ్రేష్టమయిన కుంకుమని కస్తూరి కుంకుమ అనీ అంటారు.

కస్తూరిని మన కవులు మాత్రం వదులుతారా?

ముఖ్యంగా వేమన శతకంలో మనకి ఈ క్రింది పద్యాలలో తారసపడుతుంది.

"మృగ మదంబు చూడ మీఁద నల్లగనుండు
బరిఢవిల్లు దాని పరిమళంబు
గురువులైన వారి గుణము లీలాగురా
విశ్వదాభిరామ వినురవేమ!"?

కస్తూరి చూడటానికి నల్లగా ఉన్నా ఏ విధముగా ఐతే మంచి వాసన వెదజల్లుతుందో అదే విధముగా గొప్పవారు బయటకి ఆడంబరము లేకపోయినా గొప్ప శక్తి కలవారై ఉండును.

దేనినీ రంగు లేదా హంగు చూసి మోసపోకూడదు అన్నది దీని నీతి.

"కన్నె దాని మేను కస్తూరి వాసన
ముసలిదాని మేను ముఱికి కంపు
వయసుదాని మేను వర్ణింప శక్యమా
విశ్వదాభిరామ వినురవేమ!"?

"గార్ధబంబెరుగునా కస్తూరి వాసన
మిక్కుటంగ చెడుగు మేసుగాక
నుత్తమోత్తములకు వత్తురా వేశ్యలు
విశ్వదాభిరామ వినురవేమ!"?

వీటిని నేను ప్రత్యేకంగా వివరించ వలసిన అవసరము లేదనుకుంటాను. అంత సరళమయిన భాష వాడారు. అందులోని అంతరార్థం మీ ఊహకే వదిలేస్తున్నాను!

అంతే కాకుండా కస్తూరిని తిలకధారణలోను, పండుగలు విశేష కార్యక్రమాలలో దేవుళ్ళకు అభిషేకంలోను వాడుతారు. ఈ సుగంధద్రవ్యం ప్రత్యేక సువాసనే కాదు ప్రతేక ఆకర్షణని కూడా కలిగి ఉంటుంది.

కస్తూరిని ఆరోగ్యం, అభిషేకం, పూజ, హోమం మొదలైన వాటిలో వాడుతారు

కస్తూరి పసుపును అందం కోసం వాడుతారు.

కస్తూరి కుంకుమను ఆకర్షణ కోసం వాడుతారు.

కస్తూరి కాయను స్థిర లక్ష్మి కోసం ప్రయోగిస్తారు.

కస్తూరి తిలకం ఆకర్షణ మరియు అభిషేకాలలో వాడుతారు.

## ఈ అంతర్జాతీయ కోస్టల్ క్లీన్-అప్ డే లో బాగంగా ఇండియా కోస్ట్ గార్డ్ మరియు ఎకోలాస్టిక్ కలిసి చెన్నై, కాకినాడ మరియు వైజాగ్లోని బీచ్లను విజయవంతంగా శుభ్రపరిచాయి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇండియన్ కోస్ట్ గార్డ్ మరియు ఎకేలాస్టిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్. లిమిటెడ్, హైదరాబాద్ ఆధారిత బయోప్లాస్టిక్స్ తయారీ సంస్థ సంయుక్తంగా భారతదేశ తూర్పు తీరంలో చెన్నై. కాకినాడ మరియు వైజాగ్లోని అత్యంత ప్రముఖమైన 3 బీచ్లను శుభ్రపరిచే పనిని పూర్తి చేసింది. పర్యావరణ పరిరక్షణ పట్ల కమ్యూనిటీ నిబద్ధత యొక్క విశేషమైన ప్రదర్శనలో, మెరీనా బీచ్ ,బెసెంట్ నగర్ ఎలైట్ బీచ్ (చెన్నై), RK బీచ్ , రిషికొండ బీచ్ (వైజాగ్) మరియు NTR బీచ్ (కాకినాడ) లలో ఈ బీచ్ క్లీనప్ డ్రైవ్లు గొప్ప నిశ్చితార్థం మరియు ఉత్సాహంతో విజయవంతంగా ముగిశాయి. 2000 మందికి పైగా పాల్గొనేవారు ఈ బీచ్లలోని ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు చెత్తను తొలగించడానికి అవిశ్రాంతంగా శ్రమించి

బీచ్ లో పరిశుభ్రతను తిరిగి తీసుకొచ్చారు.

ఈ క్లీనప్ డ్రైవ్లో ఎకోలాస్టిక్ యొక్క 100% కంపోస్టబుల్ చెత్త సంచులు ఉపయోగించబడ్డాయి మరియు ఈ పర్యావరణ అనుకూల చెత్త సంచులు స్థానిక నివాసితులు, పర్యావరణ సంస్థలు, పాఠశాలలు మరియు వ్యాపారాలతో సహా విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన వాలంటీర్లు మరియు పాల్గొనేవారి నుండి ప్రశంసలను పొందాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల సముద్ర కాలుష్యం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో, ఇతర స్థిరమైన ప్రత్యామ్నాయాల ద్వారా మన అందమైన బీచ్లపై అవగాహన కల్పించడం, చర్య తీసుకోవడం మరియు దాని ప్రభావాన్ని తగ్గించడం వంటి తక్షణ అవసరాన్ని క్లీనప్ డ్రైవ్ మరింతగా పెంచింది.

# జిల్లాలో 18,122 మందికి రూ27.18 కోట్లు వై.ఎస్.ఆర్. కాపునేస్తం

## జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 18,122 మంది కాపు, తెలగ, బలిజ, వంటరి మహిళ లబ్ధిదారులకు రూ27.18 కోట్లు వై.ఎస్.ఆర్. కాపునేస్తం ఆర్థిక సహాయాన్ని విడుదల చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు.ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో రాష్ట్రస్థాయి వై.ఎస్.ఆర్. కాపునేస్తం పథకం ఆర్థిక, సహాయ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, వంటరి కులాలకు చెందిన మహిళలకు ప్రభుత్వం ఏటా రూ.15,000 చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.75 వేలు ఆర్థిక సాయాన్ని అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అందచేసే సాయంతో ఇప్పటివరకు (నాలుగేళ్లలో) ఈ పథకం ద్వారా మొత్తం రూ.2,029 కోట్లు ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. నాలుగో విడతలో రాష్ట్రంలో అర్హులైన 3,57,844 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 536.77 కోట్లు జమ చేస్తున్నామని ఆయన చెప్పారు.శనివారం ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని అధికారులు లబ్ధిదారులు కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాలులో చూశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అనకాపల్లి జిల్లాకు జమచేసిన రూ.27.18 కోట్లు మొత్తానికి నమూనా చెక్కును కాపునేస్తం కింద లబ్ధిదారులకు జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. కాపునేస్తం కింద జిల్లాలో నాలుగో విడత 18,122 మందికి మొత్తం రూ. 27 కోట్ల18 లక్షల 30 వేలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. కాపునేస్తం కింద కాపు, బలిజ, తెలగ, వంటరి మహిళలకు సంవత్సరానికి రూ. 15 వేలు చొప్పున 5 సంవత్సరాలకు రూ. 75 వేలు వారి ఖాతాలకు జమచేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడేలా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, వార్డు గ్రామ సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో పీహెచ్డి సీట్ల పై నేను ఎటువంటి అసత్య ఆరోపణలు చేయలేదు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం నాకు తల్లితో సమానం.నేను ఇక్కడే ఎం.ఏ చదువుకుని, పీహెచ్డి సైతం పూర్తిచేసాను. నాకు విద్యను అందించి, ఉపాధిని కల్పించి, నేడు నా ఉన్నతికి కారణమైన ఆంధ్రవిశ్వవిద్యాలయం నాకు మాతృమూర్తితో సమానమని ఏయూ హిందీ విభాగ అచార్యులు ఎస్.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ హిందీ విభాగంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఇటీవల నాపై వచ్చిన నిరాధార ఆరోపణలకు మీడియావారు కోరడంతో వివరణ ఇస్తున్న సమయంలో మీడియా వారు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఏయూలో పిహెచ్డిలు అమ్ముకున్నారని పలువురు పాంప్లెట్లు (కరపత్రాలు) వేసి ప్రచారం చేస్తున్నారని చెప్పడం జరిగిందన్నారు. దీనిని వక్రీకరిస్తూ ఏయూలో పీహెచ్డీలు అమ్ముకుంటున్నారని నేను అన్నట్లు ఇది ప్రచారం జరిగిందని, దీనిని తాను ఖండిస్తున్నానన్నారు. ఏయూలో పిహెచ్డిలు అమ్ముకుంటున్నారంటూ తాను ఎన్నడూ అనలేదని స్పష్టం చేసారు.

అదే విధంగా తనపై గతంలో వచ్చిన లైంగిక ఆరోపణలు అవాస్తవమన్నారు. పిహెచ్డి థీసిస్ సబ్మిషన్కు సంబంధించిన చిన్న వివాదాన్ని కొందరు పక్కదారి పట్టించారన్నారు.

## నాగేంద్ర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెం దిబ్బవీధిలో నున్న శ్రీ నాగేంద్ర స్వామి ఆలయం శిథిలావస్థలో ఉన్నందున ఆలయ పునర్నిర్మాణానికి పార్లమెంటు నిధులనుండి నిధులు మంజూరు చేయాల్సిందిగా ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డేడ రోషన్ కుమార్ కోరారు. శనివారం వివేకానంద నగర్ లో ఉన్న ఎంపీ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతిని ఆలయ కమిటీ సభ్యులు క్రాంతి కుమార్, చిన్ని కుమార్, పీలా గిరి, కలిసి వినతిపత్రం సమర్పించారు. అలాగే నాగేంద్ర స్వామి ఆలయానికి సంబంధించిన స్థలంలో ప్రార్థనా మందిరానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ఆలయ పునర్నిర్మానం పనులకు నిధులు మంజూరుకు కృషి చేస్తానని, ఆలయ కాలేజీ స్థలంలో సామాజిక భవనం నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# చెత్త రహిత పట్టణంగా యలమంచిలిని తీర్చిదిద్దుతతాం




యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యూత్ వర్సెస్ గార్బేజ్ అంశాన్ని ముఖ్య ఉద్దేశ్యంగా తీసుకుని యువతను భాగస్వామ్యం చేయడం ద్వారా చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు.శనివారంనాడు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత మిషన్, స్వచ్ఛత లీగ్ 2.0 కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ యలమంచిలి పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి యువత,అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులు,పట్టణ ప్రజానీకంతో సైతం ప్రతీ ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.దానితో పాటుగా ప్లాస్టిక్ వాడకాన్ని కూడా ఎవరికి వారు స్వీయ నిషేధం విధించుకోవాలని సూచించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్టీసి కాంప్లెక్స్ వరకు బ్యానర్లు,ప్లకార్డులు ప్రదర్శిస్తూ,స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ ర్యాలీ గా వెళ్లి అక్కడ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు,శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా విశాఖ సేవా సదన్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమావేశం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని రాంనగర్ దగ్గర విశాఖ సేవా సదన్ హై స్కూల్ కి కి చెందిన పూర్వ విద్యార్థుల సమావేశం నగరంలోని ఓ హెూటల్లో ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాలలో 1992 - 93 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులంతా గెట్ టుగెదర్ పేరుతో ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారంతా ఆడుతూ పాడుతూ రోజంతా సరదాగా గడిపారు. తామంతా పదో తరగతి చదివి, 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నట్టు ఆ విద్యార్థుల సంఘం అధ్యక్షులు, స్థానిక వైసీపీ నేత సంపంగి సురేష్ బాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె. శ్రీనివాసరావు, ఆ పాఠశాల అప్పటి ప్రధానోపాధ్యాయులు వి.వి రమణ మూర్తి, ఇతర అధ్యాపకులు జి. నరసింహ, వి.వి. రమణ, బి. కృష్ణ వేణి, బి.వి. శారదా, సాయి లక్ష్మి లతో పాటూ పూర్వ విద్యార్థులు

బాలాజీ, చంటి, మహేష్, సూర్యం, సీతయ్య, రవిశేఖర్, రాజయ్య రెడ్డి, అజయ్ రాజ్, కుమార్ రాజా, పీకే ఎం లక్ష్మి, కె. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## "వై.యస్.ఆర్ కాపునేస్తం" విడుదల

రూ.11.47 కోట్లు లబ్ధి చేకురిందని అన్నారు . దీని ద్వారా కాపు సామాజిక వర్గ మహిళలు స్వశక్తి తో ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ నిధులు మహిళలు ఆర్థికంగా , స్వయం కృషితో అభివృద్ధి చెందుటకు అవకాశం ఉందని తెలియజేశారు. ఈ ఆర్థిక సాయం మహిళలు వినియోగించుకొని తమకు తాముగా వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ కాపు మహిళలు తమ స్వయంకృషితో ఎదిగేందుకు, వాళ్లకు నచ్చిన వృత్తిలో, వ్యాపారాలలో స్థిరపడి వాళ్ల కుటుంబాలు ఇంకా ఉన్నత స్థితికి తీసుకురావడానికి ఈ నిధులు సహాయపడతాయని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం అందరికీ అన్ని పథకాలు అందిస్తున్నారని తెలిపారు. కుల, మత, వర్గ , ప్రాంతం, పార్టీలకు అతీతంగా అర్హత ఆధారంగా అందరికీ పథకాలు అందిస్తున్నారని అన్నారు. పేద మహిళల పిల్లలు ఉన్నతంగా చదివేందుకు అవసరమైన అన్ని సదుపాయాలను రాష్ట్రంలో కల్పిస్తున్నారని అన్నారు.దారిద్రరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ఉన్నత స్థితికి రావాలని ఆయన తెలిపారు.

ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన 9వ వార్డు, హనుమంతువాక కు చెందిన వై వి లక్ష్మి లబ్దిదారిని తమ అభిప్రాయాలు తెలియజేస్తూ...9వ వార్డు, హనుమంతువాక కు చెందిన వై వి లక్ష్మి తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ తనకు మూడు విడతలగా రూ.15000 చొప్పున కాపు నేస్తం నిధులు అందినట్లు తెలిపారు. ఈ నిధులతో చిరు వ్యాపారానికి అభివృద్ధికి తోడ్పాటు అందించారని అన్నారు. మహిళలకు అందించే ఎటువంటి ఆర్థిక సహాయమైనా వారు కుటుంబ ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు . అందుకు సహకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు అందించే కాపు నేస్తం నాలుగో విడత నిధులు కూడా తనకు మంజూరు అయ్యాయని , ఎక్కడ వివక్షకు తావు లేకుండా అందరికీ అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

35వ వార్డ్ , లక్ష్మి టాకీస్ కు చెందిన ఎమ్. అరుణ దేవి తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ తనలాంటి పేద మహిళలకు కాపు నేస్తం ద్వారా అందిస్తున్న ఈ నిధులు తన కుటుంబానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ నిధులతో తను స్వయంగా సొంత పనులు చేసుకుంటూ తన వ్యాపార వృద్ధికి వినియోగించుకుంటానని, తన కుటుంబాన్ని మంచి ఉన్నత స్థితికి తీసుకువెళ్లడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాపు మహిళలకు జీవనోపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద ఐదు సంవత్సరాలకు 75 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ఎంతో గొప్పది. మహిళల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , బి సి కార్పొరేషన్ ఈ.డి ఆర్.ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి కే.శ్రీదేవి, ఇతర అధికారులు, కాపు మహిళలు పాల్గొన్నారు.

## జియో ఇంజనీరింగ్ నిపుణులకు విస్తృత అవకాశాలు

ఏ యూ లోని ప్రతి విభాగాన్ని అభివృద్ధి చేసే నూతన జవసత్వాలను అందించామని చెప్పారు. భవిష్యత్తులో కోర్ బ్రాంచ్ లకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని, ఈ రంగాలలో నిపుణత, సామర్థ్యాలు కలిగిన వారికి అపారమైన అవకాశాలు లభిస్తాయన్నారు. విభాగాధిపతి ఆచార్య వజీర్ మహమ్మద్ మాట్లాడుతూ విభాగాన్ని అభివృద్ధి చేసిన విధానం, మౌలిక వసతుల కల్పన తనకు ఎంతో వృత్తిపరమైన సంతృప్తిని అందించాయన్నారు. త్వరలో తమ విభాగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు అవుతుందని చెప్పారు. విద్యార్థులకు ఉపయుక్తంగా ఇప్పటికే రెండు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసామని చెప్పారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శశిభూషణరావు, పలువురు చార్యులు పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేరళను వణికిస్తున్న నిఫా వైరస్

130 మంది కాంటాక్ట్లను గుర్తించడంతో నిపా పాజిటివ్ కేసుల కాంటాక్ట్ లిస్ట్లో వ్యక్తుల సంఖ్య 1,080కి పెరిగింది. హై-రిస్క్ కాంటాక్ట్ లిస్ట్లో 297 మంది వ్యక్తులు ఉన్నారు, వీరిలో 122 మంది ఆరోగ్య కార్యకర్తలు ఉన్నారు.

కాగా, ప్రపంచాన్ని వణికించిన కరోనావైరస్ కంటే నిపా వైరస్ చాలా ప్రమాదకరమని ఇప్పటికే భారత వైద్య పరిశోధన మండలి స్పష్టం చేసింది. కేరళ రాష్ట్రంలో నిపా వైరస్ వ్యాప్తి ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఆందోళనకు దారితీసింది. నిపా వైరస్ కారణంగా కేరళలో ఇప్పటికే ఇద్దరు మృతి చెందారు. అయితే, నిపా వైరస్ సోకిన వారు మరణించే అవకాశాలు చాలా ఎక్కువని ఐసీఎంఆర్ వెల్లడించింది. ఇది 40-70 శాతం మధ్య ఉంటుందని తెలిపింది.

అయితే, ప్రపంచాన్ని వణికించిన కోవిడ్ 19 సోకినవారు మరణించే అవకాశం 2-3 శాతం మాత్రమే ఉండేదని ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ భల్ తెలిపారు. కేరళలో ప్రస్తుతం ఒకే రోగి నుంచి ఈ వైరస్ వ్యాప్తి మొదలైందని చెప్పారు. స్థానికంగా నిపా వైరస్ వ్యాప్తి కట్టడికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే, కేరళలోనే ఈ వైరస్ తరచూ ఎందుకు వెలుగుచూస్తుందనేది తెలియడం లేదన్నారు.

## ఒంటరి తనమే ఆమె పాలిట శాపమా..?

పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబరకు చెందిన హైమావతికి నాలుగేళ్ల క్రితం హైదరాబాదుకు చెందిన ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ కుమార్తో వివాహం జరిగింది. వివాహం జరిగిన కొద్ది నెలలకు తండ్రి మరణం కారణంగా కారుణ్య నియామకాల్లో భాగంగా విజయనగరం జిల్లా రెవెన్యూ డిపార్ట్మెంట్లో హైమావతికి ఉద్యోగం వచ్చింది. దీంతో హైదరాబాదులో ఉన్న భర్తకు దూరంగా విజయనగరం జిల్లాకు రావాల్సి వచ్చింది.

అయితే హైమావతికి మూడు సంవత్సరాల లతిక్ష అనే కుమార్తె, యోగాన్స్ అనే ఏడాదిన్నర కొడుకు ఉన్నారు. అలా ఉద్యోగ నిమిత్తం హైమావతి ఇద్దరు పిల్లలతో విజయనగరంలోనే నివాసం ఉంటుంది. ప్రతి రోజు ఉదయం హైమావతి ఆఫీసుకెళ్తే తన పిల్లల ఆలనా పాలనా చూసేవారు ఎవరు లేకపోవడంతో.. నిత్యం చాలా ఇబ్బందులు పడుతుండేది. భర్త ఉద్యోగం హైదరాబాద్ కావడంతో అక్కడే ఉండేవాడు. అక్కడ నుండి విజయనగరంకు బదిలీపై రావడానికి తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్కి రావడానికి స్థానికత అడ్డంకిగా మారింది. దీంతో కొన్ని నెలలుగా భర్త హైదరాబాదులో, హైమావతి విజయనగరంలోనే ఉంటూ వస్తున్నారు. హైమావతి కూడా తాను చేస్తున్న ఉద్యోగం వదులుకొని హైదరాబాద్ వెళ్ళటానికి ఇష్టపడలేదు. అలా ఆఫీస్కి వెళ్ళిన తరువాత తన చిన్నారుల ఆహారంతో పాటు ఇతర మౌలిక అవసరాలు తీర్చే వారు లేకపోవడంతో హైమావతి గత కొన్నాళ్లుగా మానసికంగా క్రుంగి పోతూ వచ్చింది.

అనేక అవస్థలు పడిన హైమావతి చేసేది లేక జీవితంపై విరక్తి చెంది తనువు చాలించటానికి సిద్ధపడింది. కానీ తనొక్కటే మరణిస్తే తన ఇద్దరు చిన్నారుల పరిస్థితి ఏంటి..? వారిని చూసేవారు ఎవరు వారు ఎవరున్నారు..? వారిద్దరూ రోడ్డున పడతారని ఆలోచించిన హైమావతి తనతో పాటు ఇద్దరు చిన్నారులను కూడా హతమార్చేందుకు నిర్ణయానికి వచ్చింది. దీంతో రెండు రోజుల క్రితం ఆఫీస్ నుండి ఇంటికి వస్తూ పురుగుల మందు కొని ఇంటికి వచ్చింది. ముందుగా తన ఇద్దరు చిన్నారులకు పురుగుల మందు త్రాగించి, తర్వాత తాను తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అయితే కొద్దిసేపటి తర్వాత చిన్నారుల ఏడుపులు విన్న స్థానికులు వారి వద్దకు వచ్చి పరిస్థితి గమనించారు. హుటాహుటిన ముగ్గురిని ఆసుపత్రికి తరలించారు. అయితే తల్లి హైమావతి ఆసుపత్రికి వెళ్లిన కొద్దిసేపటికే మరణించగా, కుమారుడు యోగాన్స్ మరుసటి రోజు చికిత్స పొందుతూ మరణించాడు. ప్రస్తుతానికి కుమార్తె లక్షిత ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. బాలిక పరిస్థితి కూడా విషమంగా మారింది. క్షణికావేశంలో హైమావతి తీసుకున్న నిర్ణయానికి తనతో పాటు కుమారుడు మరణించాడు. కాగా, కుమార్తె లక్షిత పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియరాలేదు.

## వాల్తేరు డివిజన్లో స్వచ్ఛత అభియాన్ ప్రారంభం

కుమార్ గుప్తా, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ & ఎన్విరాన్మెంట్ కమ్ హౌస్ కీపింగ్ మేనేజ్మెంట్ హెడ్ ఎస్కె పాత్ర మరియు ఇతర శాఖ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'స్వచ్ఛ రైలు స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో భాగంగా, అధికారులు మరియు కుటుంబాలు మానవ గొలుసుగా ఏర్పడి, నీటి వనరులు మరియు మహాసముద్రాలను ప్లాస్టిక్ రహితంగా ఉంచడంపై అవగాహన కల్పించేందుకు బీచ్ రన్ చేపట్టారు. ఇంకా, వైజాగ్ ఆర్కె బీచ్ వద్ద బీచ్ క్లీనప్ వాల్టెయిర్ డివిజన్, ECoRWWO మరియు డివిజనల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఈరోజు ఉదయం ఉత్సాహభరితమైన అధికారులు, సిబ్బంది, కుటుంబాలు మరియు క్రీడాకారుల భాగస్వామ్యంతో చేపట్టారు.

డివిజన్లోని శ్రీకాకుళం, విజయనగరం, రాయగడ, కోరాపుట్, జగదల్పూర్, కిరండూల్, అరకు, సింహాచలం, దువ్వాడ, అరకు, ఎలక్ట్రిక్ లోకో షెడ్, డీజిల్ లోకోషెడ్, కోచ్ కేర్ సెంటర్ తదితర యూనిట్లలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఎన్విరాన్మెంట్ కమ్ హౌస్కీపింగ్ మేనేజ్మెంట్ వింగ్ ఈ కాలంలో డివిజన్ అంతటా ఇంటెన్సివ్ డ్రైవ్లను నిర్వహిస్తుంది.

ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జనను అరికట్టడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను నిషేధించడం, చెత్తను క్రమపద్ధతిలో పారవేయడం, ప్రజల్లో చైతన్యం & భాగస్వామ్యం కల్పించడం స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యమని అన్నారు.

## పరిటాల సునీతపై పోటీకి భానుమతి?

చేస్తారన్న చర్చ కూడా తెరపైకొచ్చింది. జిల్లా ఇంచార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో సిట్టింగ్ ఎమ్మెల్యేకు గ్యాప్ పెరిగిందన్న ప్రచారానికి బలం చేకూరుస్తున్నాయి కొన్ని పరిణామాలు. తనకు తెలియకుండా నియోజకవర్గంలో చాలా పనుల్లో ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి జోక్యం చేసుకుంటున్నారన్న భావనతో ఉన్నారట ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి. ఇటీవలి కాలంలో నియోజకవర్గంలో చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు, ఎమ్మెల్యేకి అధికారులు సహకరించడం లేదన్న ప్రచారం దీనికి బలం చేకూరుస్తోంది. గాయత్రీ డెయిరీకి భూముల కేటాయింపు విషయం కూడా తోపుదుర్తికి తెలియకుండానే జరిగిందన్నది ఎమ్మెల్యే వర్గీయులు చెబుతున్న మాట. ఇంచార్జి మంత్రి జోక్యం ఎక్కువైందని ఎమ్మెల్యే తోపుదుర్తి కొంత కినుకు వహిస్తున్నట్లు నియోజకవర్గ నేతల్లో చర్చ జరుగుతోంది.

నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి జోక్యం చేసుకోవటంతో పాటు గంగుల భానుమతిని ప్రోత్సహిస్తున్నారన్న భావనతో ఉన్నారట రాప్తాడు ఎమ్మెల్యే. ఒకవేళ భానుమతినే బరిలోకి దించాలనుకుంటే.. తోపుదుర్తికి అధిష్ఠానం ఎక్కడ అవకాశం ఇస్తుందన్న చర్చ కూడా జరుగుతోంది. ఒకవేళ రాజకీయ సమీకరణాల్లో భాగంగా మార్పులు జరిగితే తోపుదుర్తిని పెనుకొండ నియోజకవర్గంనుంచి దించొచ్చన్న చర్చ నడుస్తోంది. పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణపై సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత ఉంది. ఆయనకు టిక్కెట్ ఇస్తే కచ్చితంగా ఓడిస్తామని కొందరు నేతలు బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గం శంకరనారాయణపై బాగా అసంతృప్తితో ఉంది. ఇలాంటి సమయంలో పెనుకొండకు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అయితే బెటర్ అన్న ఆలోచన వైసీపీ అధిష్ఠానం చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో అనంతపురం లేదా హిందూపురం ఎంపీగా పోటీ చేయించే అవకాశం కూడా ఉందన్న మాట వినిపిస్తోంది. ఊహాగానాలు, చర్చలు ఎలా ఉన్నా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మనసులో ఏముంది, చివరికి ఏం జరగబోతోందన్న ఉత్కంఠయితే పెరుగుతోంది.

# పెట్రోల్ లీటరు రూ.331, డీజిల్ లీటర్ రూ.329



మన దాయాది దేశం పాకిస్థాన్ ద్రవ్యోల్బణంతో అతలాకుతలం అవుతోంది. రూపాయి వచ్చే మార్గం లేక, ఉన్న వాటిపైనే ధరలు పెంచి.. ప్రజలను ముప్పుతిప్పలు పెడుతోంది. తాజాగా అక్కడ లీటరు పెట్రోల్ ధర రూ.331.38 పైసలకు పెరిగిపోయింది. ఇక, లీటరు డీజిల్ ధర కూడా దీనికి దాదాపు సమానంగానే ఉంది. లీటరు డీజిల్ ఇప్పుడు పాకిస్థాన్‌లో రూ.329.18 పైసలకు చేరింది. దీంతో ప్రజలు అల్లాడి పోతున్నారు.

నిజానికి ఇంధన ధరలు పెరిగితే.. దీనికి ముడిపడిన రవాణా రంగం ధరలు కూడా భారీగా పెరుగుతాయి. ఇప్పుడు పాకిస్థాన్‌లోనూ అదే జరుగుతోంది. తాజాగా పాక్ ప్రభుత్వం పెట్రోల్ ధరను రూ.26.2 పైసలు, డీజిల్ ధరను రూ.17.34 పైసలు పెంచింది. దీంతో ఏకంగా పెట్రోల్ ధర రూ.331.38, డీజిల్ ధర రూ.329.18 పైసలకు చేరింది. ఈ ప్రభావంతో ప్రజలు మరింత ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

అయితే, పేద వర్గానికి చెందిన ప్రజలకు ఉపశమనం కల్పిస్తామని పాకిస్థాన్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే, పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడంలో విఫలమవుతున్న సర్కారు ఏ విధంగా ప్రజలను ఆదుకుంటుందని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇదిలావుంటే, రవాణా రంగంతో ముడిపడిన నిత్యావసరాలు, కూరగాయలు, ప్రజా రవాణా సహా.. అన్ని ధరలు కూడా భారీ ఎత్తున పెరిగిపోయాయి. దీంతో సాధారణ ప్రజల జీవనం దుర్భరంగా మారిపోయిందని విశ్లేషకులు చెబుతున్నారు.

అస్థిర ప్రభుత్వంతో అతలాకుతలం అవుతున్న పాకిస్థాన్ ప్రజలకు ఈ ఆటుపోట్లు కొత్త కాకపోయినా.. ప్రస్తుతం తారజువ్వలా ఆకాశానికి ఎగబాకిన ద్రవ్యోల్బణం వారి జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోందనడంలో సందేహం లేదు. పాకిస్థాన్ కొన్నేళ్లుగా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. చిన్నచిన్న వస్తువులను సైతం ఖరీదైపోయాయి. ఈఎంఎఫ్, బెయిలౌట్ ఫండ్ నుండి కొంత ఉపశమనం లభించినప్పటికీ ద్రవ్యోల్బణంలో తేడా ఏమీ లేకపోవడంతో ప్రజలకు నరకం కనిపిస్తోంది.

# కంబోడియా సందర్శించిన విశాఖ మహిళా పారిశ్రామికవేత్తలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కంబోడియా దేశంలో భారత పారిశ్రామిక వేత్తలకు మెరుగైన వాణిజ్య సంబంధాలను నెలకొల్పడంలో భాగంగా భారత్ లోని కంబోడియా కాన్సులేట్ కార్యాలయం ఇటీవల నిర్వహించిన మహిళా పారిశ్రామిక వేత్తల పర్యటనలో విశాఖకు చెందిన నలుగురు వైజాగ్ పటం చాంబర్ ఆఫ్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీ నేత్రుత్వంలో మహిళలు మహిళా ప్రాతినిథ్యం వహించారు. దేశంలోని ప్రముఖ నగరాల నుంచి ఎంపిక చేసిన వివిధ రంగాలకు చెందిన 55 మంది మహిళా పారిశ్రామికవేత్తల బృందంలో విశాఖకు చెందిన జీజా వల్సరాజ్, డాక్టర్ సుధ, డాక్టర్ బెట్సీ విలియమ్స్, రేవతి కంచర్ల పాలుపంచుకుని కంబోడియా సందర్శించారు. కంబోడియా , వియత్నాం లలోని నీటి పై పర్యాటక రంగం, తేలియాడే గ్రామాలు, మౌలిక సదుపాయాలు, పర్యావరణ హిత చేతివృత్తులు పరిశీలించామని వారు తెలిపారు. కంబోడియా ఛాంబర్ ఆఫ్ కామర్స్, కంబోడియా ఉమెన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ఆఫ్ కంబోడియా ప్రతినిధులతో పాటు చిన్న మధ్య తరహా పారిశ్రామిక వేత్తలను కలిశామని విశాఖ మహిళా పారిశ్రామికవేత్తలు తెలిపారు.

**కంబోడియా లో 60 శాతం మంది మహిళా పారిశ్రామిక వేత్తలు:**

ఈ పర్యటనలో పాల్గొన్న విశాఖ మహిళా పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షురాలు జీజా వల్సరాజ్ పర్యటన ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. భారత దేశంలో మహిళా పారిశ్రామిక వేత్తలు 13.76 శాతం మాత్రమే ఉండగా కంబోడియాలో 60 శాతం మంది ఉన్నారని వారి విజయాలను తెలుసుకుని స్ఫూర్తి పొందడానికి తమ పర్యటన ఉపయోగ పడిందన్నారు. పర్యటనలో భాగంగా మహిళా వ్యాపారవేత్తలను కలవడం, చర్చా కార్యక్రమాలలో పాల్గొనడం స్ఫూర్తినిచ్చిందన్నారు.

# తీర ప్రాంత శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తీర ప్రాంత పరిశుభ్రతకు అందరి సహకారము అవసరమని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శనివారం ఆయన అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ఇండియన్ కోస్ట్ గార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తీర పరిశుభ్రత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరానికి ఎంతో సువిశాలమైన సముద్ర తీర ప్రాంతం ఉందని, ఎంతోమంది పర్యాటకులు, సందర్శకులు నగర అందాలను తిలకించేందుకు వస్తారని వారికి ఆహ్లాదకరమైన మంచి వాతావరణం కల్పించాల్సిన అవసరం మనపై ఉందన్నారు. మన తీర ప్రాంతాన్ని మనమే శుభ్రపరచుకోవాలని తీర ప్రాంతంలో వ్యర్థాలు వేయరాదని సూచించారు. "స్వచ్ఛత హి సేవ" మిషన్ లో భాగంగా ఎంతోమంది ఈ అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డిఐజి లు ఎస్ బి మిశ్రా, ఎం.కె ఫడి, యోగేంధర్ డాక, జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ రాజేష్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, ఎన్ సి సి, గంగవరం పోర్ట్ సిబ్బంది, హెచ్పీసీఎల్, ఐఓసీఎల్, పలు స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, జివిఎంసి సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# హరికథా భాగవతారిణి డాక్టర్ భారతిని స్వర్ణ కంకణంతో సత్కరించిన ఎంపీ డాక్టర్ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం లో నున్న శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఏలూరుకు చెందిన ప్రముఖ హరికథ భాగవతారిణి డాక్టర్ సప్ప భారతిని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి స్వర్ణ కంకణంతో ఘనంగా సత్కరించారు.

శ్రావణమాసం నెల రోజుల పాటు మహాభారతం గాథను ఆబాల గోపాలం అలరించేలా ఆమె హరికథాగానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ భాగవతాన్ని భారతి హరికథా కథా విధానం కడు రమ్యంగా ఉందని కొనియాడారు. హరికథకులు భారతి దంపతులను డాక్టర్ సత్యవతి డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కార్యదర్శి బుద్ధ రమణాజీ మాట్లాడుతూ హరికథ కథకురాలు భారతి హరికథ గానానికి ముగ్ధులై శ్రీ గౌరీ సేవా సంఘం. భక్తులు సహకారంతో స్వర్ణ కంకణాన్ని బహూకరించడం జరిగిందన్నారు. ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు పెంటకోట సుబ్రమణ్యం మాట్లాడుతూ ఏడు సంవత్సరాల క్రితం నుండి భారతి అనకాపల్లి ప్రజలను తమ గానా మృతంతో అలరిస్తున్నారని అన్నా రు. ఈ సందర్భంగా తనకు జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి ఆమె ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరీ సంఘం అధ్యక్షులు బొడ్డేడసన్యాసినాయుడు కోశాధికారికర్రీ శివ నారాయణ,. ఏ ఎల్ ఆర్ ..నర్సింగరావు ,పెంటకోట ఉమామహేశ్వరరావు.. పెంటకోట బాలకృష్ణ కర్రీ సన్యాసినాయుడు.. అధిక సంఖ్యలో వర్తకులు భక్తులు శ్రీ గౌరీ అమృత వర్షిని సభ్యులు.. శ్రీ గౌరీ గీతా మహిళా మండలి సభ్యులు ..ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు గోపాలకృష్ణ శర్మ సూర్య శేష అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నారా వారి యాత్రలను చూసి ఓర్వలేకే అక్రమ అరెస్ట్-ప్రగడ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** స్కిల్ డవలప్మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణ టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 4వ రోజుకి చేరుకున్నాయి. శనివారం నాడు కొనసాగిన ఈ దీక్షలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవానీ భాస్కర్ తో పాటుగా నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాల తెలుగు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాలం భవానీ భాస్కర్ మాట్లాడుతూ తన భర్త లాలం భాస్కరరావుకు, తనకి రాజకీయంగా ఉన్నత భవిష్యత్ రావడానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కారణమని, అందుకనే తాను ఎంత బాధలో ఉన్నప్పటికీ తమ పార్టీ అధినేత అక్రమ అరెస్ట్ పై మనసు బాధపడి ఆయనకు సంఘీభావంగా ఈ దీక్షలో పాల్గొన్నాన న్నారు.అనంతరం నియోజ కవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడు తూ బాబుకు తోడుగా మేము సైతం' అంటూ రాజకీయ కుతంత్రంతో తమ అధినేతపై అక్రమ కేసును పెట్టి జైలుకు పంపారని.. ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బటయకు వస్తారన్నారు.స్కిల్ డెవలప్ మెంట్ కింద శిక్షణ పొంది వేలాది మంది ఉద్యోగులు ఇవాళ మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, ప్రస్తుతం అలాంటివారంతా చంద్రబాబుకి మద్దతుగా నినాదాలు చేయడం కూడా చూస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టిడిపి తెలుగు మహిళలు,ముఖ్య నేతలు పాల్గొన్నారు.







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676